లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులందజేత

నవతెలంగాణ- హన్వాడ



హన్వాడ మండలంలోని లబ్ధిదారులకు మహబూబ్నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వమని సంక్షేమ కార్యక్రమాలు అందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ డీసీసీ కార్యదర్శి కృష్ణయ్య యాదవ్, మహిళా నాయకురాలు నవనీత, నర్సింలు, బొట్టు శ్రీను, కౌన్సిలర్ లక్ష్మణ్ యాదవ్ రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

మహబూబ్‌నగర్

మంగళవారం | జూలై 23. 2024 | www.navatelangana.com

లబ్ధిదారులకు చెక్కులందజేత

నవతెలంగాణ-బాలానగర్



బాలానగర్ మండల పరిధిలోని 37 గ్రామపంచాయతీలలో కళ్యాణలక్ష్మి.షాదీ ముబారక్ చెక్కులను జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి అన్నారు. సోమవారం మండల ప్రజా పరిషత్ సమావేశమందిరంలో లబ్ధిదారులకు 94 చెక్కులను అంద జేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్ల మరమ్మతుల కోసం ఇంకా అదనంగా నిధులు తెచ్చి రోడ్లు బాగు చేస్తామని ఆయన హామీని ఇచ్చారు.బాలానగర్ జాతీయ రహదారి నుంచి గంగాపూర్ -కల్వకుర్తి రోడ్డు వరకు 56 కోట్లతో నిధులు మంజూరు చేసినందుకు ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించారు.మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శంకర్ నాయక్. మహబూబ్‌నగ్ జిల్లా ఓబీసీసీఎల్ చైర్మన్ తిరుపతి.వెంకట నాయక్. దత్తాత్రేయ హరి సింగ్. మండల తహసీల్దార్ శ్రీనివాసరెడ్డి. మండల ఓబీసీ సెల్ చైర్మన్ యాదయ్య ,మాజీ సర్పంచులు మాజీ ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

1

ప్రజావాణి ఫిర్యాదులు సత్వరం పరిష్కరించాలి : కలెక్టర్



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

ప్రజావాణి ఫిర్యాదులను సత్వరం పరిష్కరిం చాలని జిల్లా కలెక్టర్ విజయే oదిర బోయి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమా వేశ మంది రంలో వివిధ శాఖల జిల్లా అధికారులను సమావేశంనిర్వహించి ప్రజావాణి కార్యక్ర మం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందచేశారు. ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ ఆయా ఫిర్యాదులను సంబంధిత అధికారులకు ఎండార్స్ చేస్తూ ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.వన మహోత్సవ కార్యక్రమం లో భాగంగా విస్తృతంగా లక్ష్యం మేరకు ఆయా శాఖలు మొక్కలు నాటాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,జడ్పీసీఈఓ రాఘవేంద్రరావు,డిఆర్‌డిఓ నర్సింహులు తదితరులు పాల్గొన్నారు. ఫోటో 6

అధికారులు అప్రమత్తంగా ఉండాలి

వర్షాల కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని,ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ వజయేందిర బోయి ఆదేశించారు.సోమవారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయం లో ఎస్పీ డీ.జానకి తో కలిసి వివిధ శాఖల అధికారులతో సమావేశం నిర్వహించి వర్షాల కారణంగా తీసుకోవలసిన చర్యలపై ఆమె సమీక్షించారు.జిల్లా జనరల్ ఆస్పత్రిలో,పి హెచ్.సి.లలో జ్వరాల కేసులపై సమీక్షించారు.ప్రతి రోజూ జనరల్ ఆసుపత్రి లో క్షేత్ర స్థాయిలో రోజు వచ్చే జ్వరాలకు సంబంధించి పాజిటివ్ కేసులను డాక్టర్లు అప్రమత్తంగా అంటూ చికిత్స అందించాలని ఆదేశించారు. కీటక జనిత వ్యాదులు,సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జ్వరం వచ్చిన ఇంటి చుట్టూ పక్కల 50 నుండి 100 ఇండ్ల వరకు దోమల నివారణకు ఇండోర్ పైరేథ్రం స్ప్రే,ఆంటీ లార్వా ఆపరేషన్ చేపట్టాలని అన్నారు. కార్యక్రమంలో ఎస్పీ.డి జానకి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్,రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్ రావు,జిల్లా వైద్యఆరోగ్యశాఖఅధికారి డా.కె.కృష్ణ, కీటకజనిత వ్యాధులనివారణ ప్రోగ్రాం అధికారి డా.భాస్కర్ నాయక్,మున్సిపల్ కమిషనర్,తదితరులు పాల్గొన్నారు.

శిధిలా వ్యవస్థల్లో ఉన్న ఇండ్లలోప్రజలు ఉండకూడదు : తహసీల్దార్

నవ తెలంగాణ- మిడ్జిల్



భారీ వర్షాలు కారణంగా జిల్లా అధికారుల ఆదేశాల మేరకు శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండ కూడదని తహసీల్దార్ రాజు నాయక్ ఎస్ఐ, శివనాగేశ్వర్ నాయుడు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో సర్వే నిర్వహించారు.శిథిల వ్యవస్థలో ఉన్న ఇండ్లలో ప్రజలు ఉండకూడదని, వర్షాలు పోయేవరకు వేరే ఇల్లు చూసుకోవాలని సూచించారు. భారీ వర్షాలు వచ్చి ప్రమా దవశాత్తు ఇండ్లు కూలిపోతే ప్రాణాలకే ప్రమాదం వస్తుందని తెలిపారు.వెంబడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి మిడ్జిల్ ఎంపీటీసీ సభ్యులు మహమ్మద్ గౌస్, ఏఎస్ఐ బాలకృష్ణ, పంచాయతీ కార్యదర్శి సాయన్న తదితరులు ఉన్నారు.

నేటి సమాజానికి వనమాలి అవసరం :ఎమ్మెల్యే



నవతెలంగాణ-మహబూబ్ నగర్

బి.వనమాలి లాంటి వారు నేటి సమాజానికి ఎంతైనా అవసరమని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కంప్యూటర్ ల్యాబ్ నిర్మాణదాత బి.వనమాల సన్మాన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.. తమ గ్రామంలో ఉన్న పిల్లలు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే సదుద్దేశంతో తన భర్త బుచ్చన్న గౌడ్ స్మారకార్థంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో కంప్యూటర్ ల్యాబ్ నిర్మాణం కోసం పది లక్షల రూపాయలను అందించారు. కంప్యూటర్ ల్యాబ్ గదిని నిర్మించడం అభినందనీయమన్నారు. ఇలాంటి వారు సమాజంలో చాలా అరుదుగా ఉంటారని ఆయన చెప్పారు. ప్రతి గ్రామంలో ఉన్న ప్రజలు ఉద్యోగులు, వ్యాపారులు కలిసి ప్రతి ఒక్కరూ తమతమ గ్రామంలో ఉన్న పాఠశాలలను అభివృద్ధి చేసుకొందామని ఆయన పిలుపునిచ్చారు.కార్యక్రమంలో కౌన్సిలర్ మోతిలాల్, జిల్లా విద్యాశాఖాధికారి రవింధర్, ఎంఈఓ జయశ్రీ,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కవిత,టీపీసీసీ ప్రదాన కార్యదర్శి వినోద్ కుమార్,లక్ష్మణ్ యాదవ్, నాయకులు అబ్దుల్ హక్, దేవేందర్ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే కాంగ్రెస్ లక్ష్యం : అల్వాల్ రెడ్డి

నవతెలంగాణ- మిడ్జిల్

పేద ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని, ప్రజల కోసం ఆరోగ్యశ్రీ తీసుకొచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని , పేదల వైద్యమే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అల్వాల్ రెడ్డి అన్నారు. పేద ప్రజల వైద్య ఖర్చులకోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి జడ్చర్ల ఎమ్మెల్యే అనుభూతి రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం మిడ్జిల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎం సహాయ నిధి చెక్కులను స్థానిక ప్రజాప్రతితో కలిసి మిడ్జిల్ గ్రామానికి చెందిన చందనకు రూ.21వేలు, దోనూరు గ్రామానికి చెందిన కృష్ణయ్యకు రూ.45వేలు, అయ్యవారిపల్లి గ్రామానికి చెందిన శివుడుకు రూ.21వేలు దోనూరు గ్రామానికి చెందిన లింగమయ్యకు రూ.18 వేలు, వల్లపురావు పల్లి గ్రామానికి చెందిన ఆంజనేయులుకు రూ.60 వేలు అందజేశారు. కార్యక్రమంలో మిడ్జిల్ ఎంపీటీ సభ్యులు మహమ్మద్ గౌస్,నాయకులు మల్లికార్జున రెడ్డి సత్యం గౌడ్, వెంకటేష్ గౌడ్, నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

జీపీ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ కు వినతి

నవతెలంగాణ -బాలానగర్

జీపీ సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి సోమవారం కలిశారు. కారోబార్‌లు గ్రామ పంచాయతీ సిబ్బంది గురించి 51 జీఓ రద్దు,మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు గురించి కేటగిరి ల వారీగా గుర్తించి కనీసం రూ.19500 జీతం ఇవ్వాలన్నారు. గత ప్రభుత్వం అన్యాయం చేసిందన్నారు. కావున ఇప్పుడున్న ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రం ఇచ్చారు. దీనికి స్పందించిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రభుత్వ విప్ వెంటనే ముఖ్యమంత్రి గారితో దీనికి సంబంధించిన అధికారులతో మాట్లాడి ఈ సమస్యను పరిష్కరిస్తామని చెప్పడం హామీ ఇచ్చారని కరొబార్ల సంఘం నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు.

విద్యావ్యవస్థపై వివక్ష

- ఉండాల్సింది ఎంఈఓలు 600.. ఉన్నది 16 మందే
- డిప్యూటి డీఈఓలు 65కు విధుల్లో నలుగురే
- రాష్ట్రంలో 33 మందికి పది మంది ఉన్నా..
- ఆరుగురే రెగ్యూలర్ డీఈఓలు
- ప్రభుత్వ పాఠశాలల్లో పడిపోతున్న విద్యార్థి ఉపాధ్యాయ శాతం
- గంట మోగించేందుకు కానరాని అటెండర్లు
- ప్రభుత్వం చొరవ చూపి విద్యారంగంలో ఖాళీలను భర్తీ చేయాలి : గోవిందరాజులు, డీఈఓ నాగర్‌కర్నూల్ జిల్లా

ఆధునిక భారతావని ఆవిష్కరణ ఒక విద్యారంగం ద్వారానే సాధ్యం. నూతన శక ఆవిష్కరణకు విద్యారంగాన్ని బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. ఇంతటి ప్రాధాన్యత కల్గిన ఈరంగం పట్ల మన పాలకులు 10 ఏళ్లగా వ్యవహరిస్తున్న తీరు చూస్తుంటే ఆందోళన కలుగుతోంది. ఇక ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 72 శాతం అక్షరాస్యత నెలకొన్నది. ఉమ్మడి జిల్లాలో ఐదు మంది డీఈఓలు ఉండాలి. రెగ్యూలర్ డీఈఓ ఒకరు మాత్రమే పనిచేస్తున్నారు. మిగితా జిల్లాలో ఇంచార్జీలే విధులు నిర్వహిస్తుండటం గమనర్హం.వ్యవస్థ నిర్వీర్యంగా మారిందని పలు ఉపధ్యాయ, విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు.



నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

రాష్ట్ర వ్యాప్తంగా 600 మంది ఎంఈఓలకు గాను 16మందితోనే విద్యారంగాన్ని నెట్టుకొస్తున్నారు. 65 మంది డిప్యూటీ డీఈఓలకు కేవలం నలుగురు మాత్రమే నామమాత్రంగా పనిచేస్తున్నారు.33 జిల్లాలకు 10 మంది మాత్రమే డీఈఓలుండగా అందులో నల్గురు అతిధి పాత్రలో పనిచేయడం గమనర్హం.వివిధ కారణాల చేత పదోన్నతులు లేక ఉన్న ఉద్యోగాలను భర్తీ చేయకపోవడంతో విద్యారంగ పర్యవేక్షణ కరువై వ్యవస్థ నిర్వీర్యంగా మారిందని పలు ఉపధ్యాయ, విద్యార్థి సంఘం నాయకులు తెలిపారు..

విద్యారంగాన్ని పర్యవేక్షణ చేయాల్సిన టీమ్ లేకపోవడంతో ఈ వ్యవస్థ నిర్వీర్యంగా మారుతోంది. రాష్ట్రం ఏర్పడిన తర్వాత డీఈఓ, డిప్యూటీ డీఈఓల నియామకం జరగలేదు. ప్రభుత్వ, జిల్లా పరిషత్ శాఖల మధ్య న్యాయ పరమైన కేసులు సుప్రీంకోర్టులో పరిష్కారం కాకుండా ఉన్నాయి. దీంతో పదోన్నతులు ఆగిపోయి విద్యావ్యవస్థపై తీవ్ర ప్రభావం పడింది. రాష్ట్ర వ్యాప్తంగా 600ల మంది ఎంఈఓలు ఉండాలి. కేవలం 16 మంది మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. రాష్ట్రంలో 65 మంది ఉండాల్సిన డిప్యూటీ ఓలు కేవలం నలుగురు మాత్రమే ఉన్నారు. 33 మంది డీఈఓలు ఉండాలి. పాత జిల్లాలకే డీఈఓలు ఉన్నారు. అందులో నలుగురు అతిధి తరహాలో పని చేస్తున్నారు.ఉమ్మడి జిల్లాలో ఐదు మంది డీఈఓలు ఉండాలి. రెగ్యూలర్ డీఈఓ ఒకరు మాత్రమే పనిచేస్తున్నారు. మిగితా జిల్లాలో ఇంచార్జీలే విధులు నిర్వహిస్తుండటం గమనర్హం. నాగర్‌కర్నూల్ జిల్లాలో తెలకపల్లి, లింగాల,పెద్దకొత్తపల్లి, కొల్లాపూర్, పెంట్లవెల్లి మండలాలకు ఎంఈఓగా చంద్రుడు ఒకరే ఇంచార్జీగా పనిచేస్తున్నారు. వంగూరు, చారగొండ, వెల్దండ, మండ లాలకు శంకర్, తాడూరు, బిజనపల్లికి భాస్కర్, అచ్చంపేట, బల్మూరు, ఉప్పునుంతల, బాలకిషన్, అమ్రబాద్,పదర మండలాలకు ఇంచార్జీగా ఎంఈఓగా రామారావు ఉన్నారు. డీఈఓగా ఉన్న గోవిందురాజులు మహబూబ్‌నగర్, కోడేర్, నాగర్‌కర్నూల్ ఎంఈఓగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. సరైన టీమ్ లీడర్లు లేకపోవడం వల్ల పర్యవేక్షణ కరువై విద్యావ్యస్థపై ప్రభావం పడుతుందనే విమర్శలు వస్తున్నాయి. రాష్ట్రంలో ప్రాథమిక పాఠశాలలు 20,725 ఉన్నాయి. ఇందులో 9,79,523 మంది చదువుకుం టున్నారు. ప్రాథమికోన్నత పాఠశాలలు7638 ఉన్నాయి. 8,89,464 మంది చదవుకుం టున్నారు. ఉన్నత పాఠశాలలు 12,029 వున్నాయి.వీటిలో 3946999 విద్యార్థులు చదువుకుంటున్నారు. మొత్తం 41,220 పాఠశాలలు ఉన్నాయి.మొత్తం విద్యార్థులు 6281381 మంది విద్యార్థులు చదువకుంటున్నారు. వీరికి బోధించడానికి ఎస్‌జీటీ ఉపాధ్యాయులు 70 వేలు, స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు 40 వేల మంది ఉన్నారు. లక్షకు పైగా ఉన్న ఉపాధ్యాయులను, 60 లక్షలకు పైగా ఉన్న విద్యార్థులను సమన్వయం చేసుకోవడానికి ఉండే వ్యవస్థ లేకపోవడంతో తెలంగాణలో విద్యారంగం గాడిన పడటం లేదు. దీంతో దేశంలో 73శాతం అక్షరాస్యత సాధిస్తే.. తెలంగాణలో కేవలం 66.54 శాతం మాత్రమే అక్షరాస్యత ఉంది.

విద్యారంగంలో నెలకొన్న ఖాళీలను భర్తీ చేయాలి



ఖాళీ పోస్టులతో విద్యా రంగం క్రమంగా నాణ్యత తగ్గుతోంది. ఎంఇఓ, డీఈఓలు లేక టీమ్‌వర్క్ నడవడం లేదు. గంట గొట్టే అటెండర్ సైతం పాఠ శాలల్లో లేరు.ముఖ్యంగా విద్యా రంగం ముందుకు సాగాలంటే ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి. బాధ్యులు లేకపోవడం వల్ల సమన్వయం తగ్గుతోంది.

డాక్టర్ గోవిందు రాజులు,
డీఈఓ నాగర్‌కర్నూల్ జిల్లా

జిల్లాకు రెగ్యూలర్ డీఈఓ ఉండాలి

ప్రతి మండలానికి ఒక ఎంఈఓ, జిల్లాకు రెగ్యులర్ డీఈఓను ఏర్పాటు చేయాలి.అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతోంది.రాష్ట్రంలో 600 మంది ఎంఈఓలకు 16 మంది మాత్రమే ఉంటే ప్రభుత్వ విద్య పేదలకు ఎలా అందుతోంది. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో డీఈఓ,ఎంఈఓ, పోస్టులను భర్తీ చేయాలి.

కమ్మరి ప్రశాంత్, ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు

ప్రభుత్వ జడ్పీ వారికి సమానంగా పదోతన్నతలు కల్పించాలి



గతంలో ప్రభుత్వ పరిధిలో ఉండే వారికే పదోన్నతలు ఉండాలని కోర్టుకు వెళ్లారు. 2018లో ఇచ్చిన రాష్ట్రపతి ఉత్తర్వుల మేరకు జడ్పీ, ప్రభుత్వ పరిధిలో పనిచేస్తున్న ప్రతి ఒకరికి సమానంగా పదోన్నతలు కల్పించాలి. డీఈఓలు, ఎంఈఓలు లేక అనేక ఇబ్బందులు వస్తున్నాయి.

శ్రీధర్‌శర్మ,
టీఎస్ యూటీఎఫ్‌జిల్లా
జనరల్ సెక్రటరీ,నాగర్‌కర్నూల్

న్యాయవాదుల సమస్యలు పరిష్కారించేందుకు సిద్ధం : ఎమ్మెల్యే

నవ తెలంగాణ -మహబూబ్‌నగర్



న్యాయవాదుల సమస్యలను పరిష్కరించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మహబూబ్ నగర్ జిల్లా కోర్టు లో న్యాయవాదులకు ఆరోగ్య కార్డు లను దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డితో కలిసి అందజేశారు. అంతకుముందు ఆయన మాట్లా డుతూ న్యాయ వాదుల సమస్యలు ఏవి ఉన్న ఒక రిప్రజెంటేషన్ ఇస్తే ముఖ్యమంత్రి గారితో మీ సమస్యలపైన మాట్లాడి, సమయం తీసుకొని ముఖ్యమంత్రి గారి అపాయింట్మెంట్ కూడా ఇప్పించే ఏర్పాటు చేస్తామని వారు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు విషయం లో నిజమైన పేద న్యాయవాదులకు ఇచ్చే విధంగా మీరు లిస్ట్ ఇవ్వాలని బార్ అసోసి యేషన్ సభ్యులకు సూచించారు. ఆరోగ్య భీమా అన్నది ప్రతి ఒక్కరికి అవసరమన్నారు.ఏ సమయ ంలో ఏ ఆపద వచ్చినా ఈకార్డు మీకు సహాయం చేస్తుందని ఆయన అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే సంక్షేమని అందుకే అందరూ బాగుం డాలన్నారు. అందులో మేముండాలి అనే సిద్ధాంతం ఉన్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని, ఇది ప్రజల ప్రభుత్వం అని ఆయన స్పష్టం చేశారు.అనంతరం బార్ అసోసియేషన్ సభ్యులు ఎమ్మెల్యేలను ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి వినోద్ కుమార్, కాంగ్రెస్ నాయకులు ఎస్ పి వెంకటేష్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు సుదర్శన్‌రెడ్డి, కార్యదర్శి రాంనాథ్, శ్రీనివాస్ గౌడ్, ఎజిపి కుర్మయ్య , డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్ న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆశాలకు ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి

- కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా
- ఆశా యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి



నవ తెలంగాణ మహబూబ్ నగర్

ఆశా వర్కర్లకు ప్రతినెల ఫిక్స్ వేతనం రూ. 18 వేలు ఇవ్వాలని ఆశ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు పి జయలక్ష్మి డిమాండ్ చేశారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాలు ధర్నా చేశారు. ఆశాయూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జయలక్ష్మి పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్ల కు ఫిక్స్ వేతనం 18000 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. పిఎఫ్ , ఈఎస్ఐ, సౌకర్యం కల్పించాలన్నారు. ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని,రిటైర్మెంట్ బెన్ఫిట్ తదితర సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గత సంవత్సరం.అక్టోబర్ లో ఆశాలు 15రోజులపాటు సమ్మె చేస్తే ఆరోగ్య కమిషనర్ పై సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇవ్వడం జరిగింది,కానీ అది ఇప్పటి వరకు అమలు చేయడం లేదన్నారు.నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు తమ మ్యానిఫెస్టోలో ఆశాలకు రూ.18 వేలు వేతనం పెంచుతామని,ఇతర సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు వారు గుర్తుచేశారు. ఆ హామీలను వెంటనే అమలు చేసి,ఆశలకు పెండింగ్ లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అనంతరం జిల్లా కలెక్టర్ కి.వినతి పత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు దీప్లానాయక్.ఉపాధ్యక్షులు కిల్లె గోపాల్, జిల్లా కోశాధికారిచంద్రకాంత్,టౌన్ కార్యదర్శి రాజ్‌కుమార్,ఆశా జిల్లా అధ్యక్షురాలు సుగుణ,ఆశా జిల్లా కార్యదర్శి సాధన,ఆశా జిల్లా నాయకులు యాదమ్మ, పద్మ,అలివేలు,జయమ్మ, ఆశాలు పాల్గొన్నారు.

ప్రజావాణి ఫిర్యాదులపై ఎస్ఐలతో ఎస్పీ

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

ప్రజావాణి లో భాగంగా సోమవారం జిల్లా ఎస్పీ డి.జానకి, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత ఎస్ఐ, సిఐలకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని పరిష్కారానికి సూచనలు చేశారు.ప్రజలు నిర్భయంగాఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ, వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకొనేల, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందన్నారు.అంగవైకల్యం వున్న దరఖాస్తు దారులు ఎవరైనా పోలీస్ స్టేషన్ కి వస్తే తక్షణమే న్యాయం చేయాలని పోలీస్ అధికారులకు తెలిపారు. మొత్తం 15 దరఖాస్తులు వచ్చాయన్నారు. వెంటనే సంబంధిత పోలీసు అధికారులకు, 100 కి లేదా జిల్లా పోలీసు కంట్రోల్ రూం నెంబర్ 8712659360 కి సమాచారం ఇవ్వాలన్నారు.

విద్యార్థులకు కరాటే బ్లాక్ బెల్ట్‌ల ప్రధానం

జడ్చర్ల: మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులకు కరాటే బ్లాక్ బెల్ట్‌ల ప్రధానం చేశారు. మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ విద్యార్థులకు కరాటేలో బ్లాక్ బెల్ట్ ఆదివారం మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వ ర్యంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో గంగాపూర్ గ్రామానికి విద్యార్థులు కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించారనికరాటే అకాడమీ ఫౌండర్ మాస్టర్ కేశవ్ తెలిపారు. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు శ్రీలంక మాస్టర్ స్టీఫెన్, కరాటే అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, స్థానిక కరాటే మాస్టర్ శివ కుమార్ యాదవ్ , మాస్టర్ అశోక్, మాస్టర్ రసూల్ తదితరులు కరాటే బెల్ట్ , సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.

ఉర్సు ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తాం

- దర్గా ముతవల్లీ షేక్ సైఫోద్దిన్ ఖాద్రీ

నవ తెలంగాణ -మహబూబ్ నగర్

ఈనెల 26వ తేదిన జిల్లా కేంద్రం రామయ్యబౌలీలో హజ్రత్ షేక్ రఫియోద్దీన్ షా ఖాద్రీ దర్గా, షేక్ అబ్దుల్ రెహమాన్ హుస్సేన్ షా ఖాద్రి షర్ఫి ఉర్సు వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు షేక్ బుర్హాన్ ఖాద్రీ షర్ఫీ తెలిపారు. జిల్లా కేంద్రం రామయ్యబౌలిలోని కమ్యూనిటీహాల్లో సోమవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆ రోజు రాత్రి 7 గంటలకు గంధోత్సవ వేడుకలు ఉంటాయని తెలిపారు. రాత్రి 8 గంటలకు అల్మాస్ ఫంక్షన్ హాల్ లో 9వ ధార్మిక సభ ఉంటుందని తెలిపారు. వేడుకల్లో హైదరాబాద్ కు చెందిన మహ్మద్ రఫీయోద్దీన్ హుస్సేని, మహ్మద్ మహమూద్ హుస్సేని, కాజం మొహియుద్దీన్ మహ్మద్ అబ్దుల్ మొయిజ్, అబ్దుల్ మొహిమిన్, ఇస్తేకార్, కర్నూల్ కు చెందిన హుస్సేని పీర్ హుస్సేని తదితర ధార్మిక వేత్తలు పాల్గొని సందేశాలు ఇస్తారని తెలిపారు. సమావేశంలో సాదుల్ల , ఇబ్రాహీం నక్షబంది, జహంగీర్ పాషా ఖాద్రీ, మహ్మద్ మజహర్ షరీఫ్, ఖాదర్ షరీఫ్, సయ్యద్ అఖిల్, ఆసిఫ్ షర్ఫీ, మహ్మద్ సోహైల్, ఓవేజ్ తదితరులు పాల్గొన్నారు.

కరెంటు సమస్య పరిష్కరించాలి

నవతెలంగాణ మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి



దీవిటి పల్లి డబుల్ బెడ్రూమ్ కాలనిలో నిత్యం విద్యుత్ పోతుందని, ఆ సమస్య పరిష్కరించాలని డబుల్ బెడ్ రూమ్ అభివృద్ధి ఐక్యవేదిక ప్రధాన కార్యదర్శి కడియాల మోహన్. సహాయ కార్యదర్శి జి రాజ్ కుమార్ సోమవారం కలెక్టర్ విజయేంద్ర బోయికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహబూబ్ నగర్ అర్బన్ మండలం లోని దీవిటిపల్లి డబుల్ బెదురూమ్ కాలనీలో1024 ఇండ్లు వున్నవి అందులో సుమారు 1200మంది నివాసం ఉంటున్నారన్నారు.అధికారులకు చెబితే స్పందించడం లేదన్నారు.తక్షణమే విద్యుత్ సమస్య పరిష్కరించలని డిమాండ్ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ తక్షణమే కరెంట్ పోకుండా చూడాలని సంబంధిత విద్యుత్ అధికారులకు ఆదేశించారు

ఐకేపీ -వీవోఏల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ

జడ్చర్ల : ఐకేపీ -వీవోఏల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య అన్నారు. సోమవారం స్థానిక జడ్చర్ల ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నందు నిరసన చేశారు. అనంతరం ఎమ్మెల్యే పీఏ కి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి తెలుగు సత్తయ్య మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఐకేపీ వీవోఏలు సెర్ప్ సంస్థలో తెలంగాణ రాష్ట్రంలో గత 20 సంవత్సరాలుగా పనిచేస్తున్నారని తెలిపారు. వారికి కనీస వేతనంగాని నిర్ణయించబడలేదన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నాయకు రాలు వసియాబేగం, మంజుల, రమాదేవి, కవిత, సుశీల, భాగ్యమ్మలీలావతి,రమేష్, ఆంజనేయులు ,భీమయ్య ,శ్రీనివాస్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు బ్యాగులు, యూనిఫాం అందజేత

జడ్చర్ల : హెటిరో వారి సౌజన్యం తో విద్యార్థులకు బ్యాగులు, యూనిఫాలు అందజేశారు.సోమవారం జడ్చర్ల మండలం ఖానాపూర్ ప్రాథమిక పాఠశాల విద్యార్థుల కు హెటెరో ఫార్మా వారి సౌజన్య తో విద్యార్థులకు, రెండు జతల యూనిఫామ్స్, నోటుబుక్స్, పెన్సిల్స్ అందచేశారు.ఈకార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయులుశ్రీశైలం,ఉపాధ్యాయులుశివ, రవీందర్ రెడ్డి ,తల్లిదండ్రులు గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యుత్ సబ్ స్టేషన్ కోసం స్థల పరిశీలన

రాజాపూర్ : మండలంలోని రంగారెడ్డి గూడ గ్రామంలో నూతన 33/11 విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణం కొరకు, స్థానిక రెవిన్యూ అధికారులతో కలిసి విద్యుత్ సబ్ స్టేషన్ కోసం స్థలాన్ని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి పరిశీలించారు. కార్యక్రమంలో రాజాపూర్ మండల అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు,

గుండె పోటుతో ఎస్‌టి.ఓ మృతి

మహబూబ్ నగర్ : జిల్లా డిస్ట్రిక్ట్ ట్రెజరీ ఆఫీసులో సబ్ ట్రెజరీ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న టి. మోహన్ రాజు (54) సోమవారం ఉదయం గుండెపోటుతో మృతి చెందారు. సోమవారం ఉదయాన్నే విదులకు హజరయిన మోహన్ రాజు మహబూబ్‌నగర్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గుండె పోటు తో ఇబ్బంది పడుతు ఒక్కసారిగా కింద పడి పోయాడు.కాసేపటికి ఇది గమనించిన కార్యాలయ సిబ్బంది మొహన్ రాజుని మహబూబ్‌నగర్ జనరల్ ఆసుపత్రికి తరలించే లోపే మృతిచేందారు. వనపర్తి జిల్లా కేంద్రానికి చెందిన మోహన్ రాజు మహబూబ్ నగర్ కలెక్టర్ కార్యాల యంలోని ట్రెజరీ కార్యాల యంలో విధులు నిర్వహిస్తున్నారు. మోహన్ రాజు ఆకస్మిక మృతి విషయం తెలుసుకున్న జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి గారు జిల్లా జనరల్ ఆసుపత్రి కి వేళ్ళి కుటుంబ సభ్యులను పరా మర్శించారు. వాళ్లకు ధైర్యం చెప్పారు.

మండల స్పెషల్ ఆఫీసర్ గా చత్రునాయక్ బాధ్యతలు స్వీకరణ

నవతెలంగాణ-గండీడ్

మండల ఎంపీపీ, జడ్పీటీసీల పదవీకాలం ముగియడంతో స్పెషల్ ఆఫీసర్‌గా వి.పాండు బాధ్యతలు స్వీకరించారు. సోమవారం జరిగిన బదిలీలలో స్పెషల్ ఆఫీసర్ గా శత్రు నాయక్, ఎంపీఓగా నరేందర్ రెడ్డి సోమవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో పనిచేస్తున్నఎంపీఓ శంకర్ నాయక్ మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంకు బదిలీపై వెళ్లారు.



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
మంగళవారం | జూలై 23, 2024 | www.navatelangana.com

ఉపాధ్యాయులకు సన్మానం



నవతెలంగాణ- పెబ్బేరు

మండల పరిధిలోని సూగూరు ఎన్జీవీధి ప్రభుత్వ పాఠశాలలో సోమవారం బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు దయానందు, సుమతిని గ్రామస్తులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఘనంగా సన్మానించారు. అలాగే బదిలీపై వచ్చిన ఉపాధ్యాయులు స్వాతి, సమీని సత్కరించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ జూదం వెంకటేష్, ఉపాధ్యాయులు నారాయణ, దుర్గాప్రసాద్, మల్లికార్జున్ రెడ్డి, కృష్ణయ్య గౌడ్ , నాగరాజ్, షణ్ముఖ శ్రీనివాస్ , మహేష్‌కుమార్, అంగన్‌వాడీ టీచర్లు మంజుల, స్వరూపారాణి, గ్రామ యువకులు పరమేష్, కురుమన్న, శివ, మహేందర్ , మహేష్, వినోద్, రాంబాబు, చిన్నబాబు, వినోద్, గోపాలమ్మ, రేవతి, బాలచంద్రి తదితరులు పాల్గొన్నారు.

కృష్ణానది పరిసరాల్లోకి వెళ్లరాదు

• జూరాలలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు



నవతెలంగాణ- ఆత్మకూర్

మండల పరిధిలోని జూరాల గ్రామంలో కృష్ణా నది సమీపంలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేశారు. ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలతో పాటు ఎగువ నుంచి వరద వస్తుండడంతో కృష్ణానదిలో నీటి ప్రవాహం పెరుగుతోందని, పరిసర గ్రామాల ప్రజలు నదిలోకి చేపల వేటకు గాని, పశువులు మేపేందుకు, ఈతకు వెళ్ల రాదనిహెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూరు ఎస్సై వి నరేందర్, జూరాల గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

• ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ- వనపర్తి

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఇన్‌చార్జి కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఆయన ప్రజావాణి హాల్లో జెడ్పీ సీఈవో యాదయ్యతో కలిసి ఫిర్యాదులు స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆయా ప్రభుత్వ శాఖలకు నిర్దేశించిన లక్ష్యం మేరకు మొక్కలు నాటి జియో ట్యాగ్ చేయాలని ఆదేశించారు. మొక్కలు నాటేందుకు ప్రస్తుతం అనుకూల వాతావరణం ఉన్నందున లక్ష్యం పూర్తి చేయాలని సూచించారు. పత్రికల్లో వచ్చిన వ్యతిరేక వార్తలపై ఎప్పటికప్పుడు స్పందించి తగు చర్యలు తీసుకొని నివేదికను తనకు అందజేయాలని ఆదేశించారు. విధులపై నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజావాణికి 48 ఫిర్యాదులు వచ్చాయని తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో తూడి మేఘా రెడ్డి, మున్సిపల్ చైర్మన్ పి. మహేష్, జిల్లా అధికారులు, వెబ్‌ఎక్స్ ద్వారా తహసీల్దార్లు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తైనట్లు ధ్రువీకరణ పత్రం అందజేయాలి

వనపర్తి రూరల్ : అమ్మ ఆదర్శ పాఠశాల పనులు సజావుగా పూర్తి అయినట్లు ధృవీకరణ పత్రం సమర్పించాలని కలెక్టర్ సంచిత్ గంగ్వార్ అధికారులను ఆదేశించారు సోమవారం ఇంజనీరింగ్ అధికారులు, జిల్లా విద్యాశాఖ అధికారులతో అమ్మ ఆదర్శ పాఠశాల పనులపై సమీక్ష నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇప్పటివరకు 219 పాఠశాల పనులు అమ్మ ఆదర్శ పాఠశాల కింద మరమ్మతులు పూర్తి అయ్యాయని మిగిలిన 39 పాఠశాలలను వారం రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు. పనులు పూర్తి అయిన పాఠశాలలకు ఎంబీతో పాటు పనులు నాణ్యతగా చేపట్టినట్లు ధృవీకరణ పత్రం ఇవ్వాలని పత్రంపై ఎంఈవో, ప్రధానోపాధ్యాయుడు, పాఠశాల కమిటీ చైర్మన్ సంతకం చేయాలన్నారు. వారం రోజుల్లో అన్ని పాఠశాలల పనులు పూర్తిచేసి ఎంబీలు పంపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు జిల్లా విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

ప్రజావాణికి ఏడు ఫిర్యాదులు: ఎస్పీ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఎస్పీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్ర మానికి ఏడు ఫిర్యాదులు వచ్చినట్లు అడిషనల్ ఎస్పీ రామదాసు తేజావత్ తెలిపారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారినుంచి ఆయన ఫిర్యాదులను స్వీకరించి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఫిర్యాదులపై తక్షణ చర్యలు తీసుకొని బాధితులకు న్యాయం చేయాలని సంబంధిత అధికా రులను ఆదేశించారు, ప్రజలకు పోలీస్ శాఖ ను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని ఆయన అన్నారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వారి వినతులను స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్రస్థాయిలో పరిశీలించి వేగంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని ఆయన సూచించారు.

శిక్షా సప్తాహ్ కార్యక్రమం పరిశీలన

నవతెలంగాణ- పెబ్బేరు

శిక్షా సప్తాహ్ -2020లో భాగంగా పాఠశాలలలో అమలవుతున్న టీఎల్ఎంను సోమవారం ఎంఈవో జయరాములు చెంచువాడ ప్రాథమిక పాఠశాలలో పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో బోధనాభ్యసన సామగ్రి గురించి ప్రశ్నలు వేసి సమాధానాలు రాబట్టారు. అనంతరం మాట్లాడుతూ బోధనాభ్యసన సామాగ్రి ఉపయోగించడం ద్వారా విద్యార్థులకు అర్థవంతమైన పద్ధతిలో పాఠ్యాంశం వైపు ఆసక్తి రేకెత్తించే విధంగా సన్నద్ధం చేయవచ్చున్నారు. శిక్షా సాప్తాహ్ కార్యక్రమంలో భాగంగా రోజువారీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దాసరి చిన్నరాములు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ -వనపర్తి

సమాజంలో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని వనపర్తి పట్టణ ఎస్సై రాందాస్ అన్నారు. సోమవారం వనపర్తి జిల్లా కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల జూనియర్ కళాశాలలో విద్యార్థులకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో నూతన క్రిమినల్ చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ సమాజంలో జరిగే నేరాల్లో సైబర్ నేరాలు ప్రమాదకరమైనవని వీటిని ఆదిలోనే తుంచి వేయాలని విద్యార్థులకు సూచించారు. న్యాయవాదుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు, సఖి కేంద్రం లీగల్ కౌన్సిల్ డేగల కృష్ణయ్య మాట్లాడుతూ మహిళలు, బాలికల కోసం ఎన్నో చట్టాలు ఉన్నాయని వాటి పట్ల అవగాహన పెంచుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ప్రతినిధులు భాస్కర్, శ్రీవాణి, సలోమి, ప్రధానాచార్యురాలు, హవీలారాణి ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మహిళా చట్టాలపై అవగాహన

నవతెలంగాణ- వనపర్తి రూరల్

మహిళలు, బాలికల రక్షణకు పోలీస్ శాఖ తరపున షీ టీం ఆధ్వర్యంలో మహిళా చట్టాలపై అవగాహన కల్పిస్తున్నట్లు మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఎస్సై అంజద్ తెలిపారు. సోమవారం పలు పాఠశాలలు కళాశాలలను ఎంపిక చేసి ఒక్కో పాఠశాలకు ఇద్దరు చొప్పున విద్యార్థులకు సైబర్ నేరాలు, ఈవ్‌టీచింగ్ అరికట్టడంలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి సైబర్ అంబాసిడర్లుగా తీర్చిదిద్దడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసులు కానిస్టేబుల్ కృష్ణయ్య విద్యార్థిని విద్యార్థులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థికసాయం

నవతెలంగాణ-మదనాపురం

మదనాపురం మండలంలోని శంకరమ్మ పేట గ్రామానికి చెందిన శేఖర్ కుటుంబానికి 1995-96 సంవత్సర పదో తరగతి బ్యాచ్ మిత్రులు సోమవారం రూ. 30 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడారు. కలిసి చదువుకున్న మిత్రుడు శేఖర్ మా మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. అనారోగ్యంతో మృతి చెందిన తమ స్నేహితుడి కుటుంబానికి అండగా ఉంటామ న్నారు. కార్యక్రమంలో కరెంట్ అంజి, మహేష్, సాయిలు యాదవ్, కురుమూర్తి, ఖాజా, శివశంకర్, ఆంజనేయ రెడ్డి, అయుబ్ పాషా, రాజు, రవీందర్, శానవాజ్, రషీద్, రాములు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్య

• ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు
• కస్తూర్బాలో అదనపు గదులు, ప్రయోగశాల నిర్మాణాలకు శంకుస్థాపన
• కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి జూపల్లికృష్ణారావు

నవతెలంగాణ- పాన్‌గల్

ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పించి విద్యార్థులకు మెరుగైన విద్యనందించడమే ప్రభుత్వ లక్ష్యమని ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లికృష్ణారావు అన్నారు. సోమవారం ఆయన పాన్‌గల్ మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాలలో అదనపు గదులు, ప్రయోగశాల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన వసతులు కల్పించాలనేదే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అందులో భాగంగా కస్తూర్బా పాఠశాలలో అదనపు గదులు, ప్రయోగశాల నిర్మాణానికి రూ. 85. 50 లక్షలు మంజూరు చేసిందని ఇంకా అదనంగా రూ.35 లక్షలు మంజూరు చేఇస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ పథకాలను కచ్చితంగా అమలు చేస్తామన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం కన్నా మా ప్రభుత్వం ప్రజలు మేలు కోసం పనిచేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ, మండల విద్యాధికారి, వ్యవసాయ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

పరీక్షా విధానాన్ని ఉపసంహరించుకోవాలి

• సీఐటీయూ ఆధ్వర్యంలో ఆశాల ధర్నా



ఏవోకు వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

నవతెలంగాణ-వనపర్తి రూరల్

ఆశాలకు అమలు చేయాలనుకుంటున్న పరీక్షా విధానాన్ని ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సీఐటీయూ వనపర్తి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు మండ్ల రాజు, పుట్టఆంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఆశ కార్యకర్తలు సీఐటీయూ ఆధ్వర్యంలో మర్రికుంట పాలకేంద్రం నుంచి ఆశ వర్కర్స్ ర్యాలీగా తరలి వెళ్లి కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.ఈసందర్భంగా తెలంగాణ ఆశా వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బుచ్చమ్మ సునీత మాట్లాడుతూ ఆశ వర్కర్లు 30 సంవత్సరాలుగా గిరిజన ప్రాంతా ల్లో, గత 19 సంవత్సరాలుగా మైదాన ప్రాంతాల్లో పని చేస్తున్నారన్నారు. ఇప్పటివరకు ప్రభుత్వం ఇచ్చిన అనేక శిక్షణలు పొందామన్నారు. ప్రస్తుతం ప్రభుత్వం అప్పగిస్తున్న విధులను నిర్వహిస్తూ గర్భిణీ, బాలింతలు, చిన్నపిల్లలకు ఇతర ప్రజలకు ఆరోగ్య సేవలు అందిస్తున్నామన్నారు. కరోనా నియంత్రించడంలో ఆశా వర్కర్లు కీలక పాత్ర పోషించారని ప్రపంచ ఆరోగ్య సంస్థ అవార్డు కూడా ప్రకటించిందన్నారు. ఇన్ని పనులు నిర్వహిస్తూ ఇంత సీనియార్టీ ఉన్న మాకు మళ్లీ కొత్తగా పరీక్షలను నిర్వహించాలనడం సమంజసంకాదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే నిర్ణయాన్ని ముందుకు తేగా రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేపట్టగా రద్దు చేస్తునట్లు ప్రకటించిందన్నారు. అనేక హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఆశలకు మళ్లీ పరీక్షలు పెడతామనడం సరికాదన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు గత ప్రభుత్వ ఇచ్చిన హామీల, ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చిన ప్రస్తుత ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పారితోషకం రూ.18 వేలకు పెంచాలని, పని భారం తగ్గించి అధికారుల వేధింపులు ఆపాలని తదితర డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టరేట్ ఏవోకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి రమేష్, జిల్లా నాయకులు నందిమల్ల రాములు, మద్దిలేటి, ఆశ యూనియన్ నాయకులు గిరిజ, దేవమ్మ, మంజుల, సుజాత, జ్యోతి, చిన్నమ్మ, శ్యామల, చిట్టెమ్మ, అనిత, సువర్ణ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల పెండింగ్ వేతనాలు చెల్లించాలి



నవతెలంగాణ - వనపర్తి రూరల్

పెండింగ్‌లో ఉన్న గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు వెంటనే చెల్లిం చాలని, మల్టీపర్పస్ వర్కర్స్ విధానాన్ని రద్దు చేయాలంటూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో సంఘం నాయకులు ప్రజావాణి కార్యక్రమంలో వినతి పత్రం అందజేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మండ్ల రాజు మాట్లా డుతూ చాలీచాలని జీతాలతో ప్రజల ఆరోగ్యాలు కాపాడుతూ తమ జీవితాలను కొవ్వొతిలా కరిగించుకుంటున్న గ్రామపంచాయతీ కార్మికులపై ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులను విడుదల చేసి గ్రామపంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వాలని లేకుంటే ఈ వర్షాకాలంలోనే ఆందోళన బాట పట్టక తప్పదని వారి హెచ్చరించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని జీవో నెంబర్ 51ని సవరిం చాలని ఎన్నికల సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు బొబ్బిలి నిక్సన్, జిల్లా సహాయ కార్యదర్శి ఆర్యన్ రమేష్, తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు హనుమంతు నాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు హనీఫ్, జిల్లా నాయకులు శ్రీనివాస్, లక్ష్మన్న రామచంద్రయ్య, నారాయణ, లక్ష్మీనారాయణ, రాములు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

మహిళా సమస్యలపై ఉద్యమించాలి

• ఐద్వా గద్వాల జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల



నవతెలంగాణ - అమరచింత

మహిళా సమస్యల పరిష్కారం ఐక్యంగా ఉద్యమించాలని ఐద్వా గద్వాల జిల్లా సహాయ కార్యదర్శి సాయిలీల పిలుపునిచ్చారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలోని జీఎస్ భవనంలో ఐద్వా పట్టణ కమిటీ మూడో మహాసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మద్యం, బెల్టు షాపులను నియం త్రించాలని, పోర్న్ సైట్లను తొలగించాలని డిమాండ్ చేశారు. వచ్చేనెల 4న వనపర్తి జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న ఐద్వా జిల్లా మూడో మహాసభలను విజయవంతం చేయాలని ఆమె కోరారు. అనంతరం పట్టణ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా వి. రాజేశ్వరి, ప్రధాన కార్యదర్శిగా ఎస్.వసంత, సహాయ కార్యదర్శులుగా మెర్లిన్, వసంత, ఉపా ధ్యక్షురాలుగా బి. మంజుల, కమల, కమిటీ సభ్యులుగా స్వర్ణ, శాంత, దేవి, జమ్ములమ్మలను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతమ్మ, రాజేశ్వరి, మంజుల తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థి అదృశ్యం



నవతెలంగాణ -పెబ్బేరు

పదో తరగతి విద్యార్థి అదృశ్యమైన ఘటన పెబ్బేరులో చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల మేరకు పట్టణంలోని చెలిమిళ్ళకు చెందిన కొండపల్లి రామచంద్ర రెండో కుమారుడు జితేంద్ర (15) వనపర్తిలోని రేడియంట్ రెసిడెన్షియల్ స్కూల్లో పదొ తరగతి చదువుతున్నాడు. ఈ నెల 13, 14 తేదీల్లో పాఠశాలకు సెలవులు ఉండటంతో సోదరుడు విజేంద్ర ఇంటికి తీసుకొచ్చారు.15వ తేదీ సాయంత్రం తండ్రి రామచంద్ర బైక్‌పై పెబ్బేరు బస్టాండ్‌లో దింపాడు. నేను బస్సు ఎక్కి వెళ్తాను నువ్వు వెళ్లు అని జితేంద్ర తండ్రికి చెప్పడంతో వెళ్లిపోయినట్లు రామచంద్ర తెలిపారు. 20వ తేదీ పాఠశాల వార్డెన్ ఫోన్ చేసి మీ కుమారుడు స్కూలుకు రాలేదు అని చెప్పడంతో బంధువుల దగ్గర వెతికినా ఆచూకీ తెలియక పోవడంతో ఆదివారం తన కుమారుడు జితేంద్ర అదృశ్యమైనట్లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. తండ్రి రామచంద్ర ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై హరిప్రసాద్ రెడ్డి తెలిపారు.

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించండి

• మంత్రి జూపల్లికి సీపీఎం నాయకుల వినతి

నవతెలంగాణ- పాన్‌గల్

పానగల్ మండలంలోని గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలంటూ సోమవారం మండల కేంద్రంలో వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి జూపల్లి కృష్ణారావుకు సీపీఐ(ఎం) మండల శాఖ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం మండల కార్యదర్శి ఎం.బాల్యనాయక్ మాట్లాడుతూ మండలంలోని కేతేపల్లితో పాటు వివిధ గ్రామాల్లో బ్రిడ్జీలు, కల్వర్టుల పనులు పూర్తి కాకపోవడంతో ఆయా గ్రామాల ప్రజలు రాక పోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండలంలోని 28 గ్రామాలకు సాగునీరు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. భీమా, కేఎల్ఐ పథకంలో భాగంగా పది సంవ త్సరాల క్రితం చేపట్టిన కాలువల నిర్మాణం ఇప్పటికీ పూర్తి కాలేదని, కాలువల్లో జమ్ము పేరుకు పోవడం, లీకేజీలతో నీళ్లు రాక మండలంలో సగానికి పైగా రైతులు పంటలు సాగు చేయలేకపోతున్నారన్నారు. మండలంలోని కాలువలు మరమ్మతు చేసి సాగునీరు అందించాలని మంత్రిని కోరారు. మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి నిర్మించాలన్నారు. మండలంలోని అనేక పాఠశాలల్లో ఐదు తరగతులకు ఒకే ఉపాధ్యాయుడు ఉన్నారని, ఉపాధ్యాయులు లేక మండలంలో ఐదు పాఠశాలలు మూతపడుతున్నాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనుగుణంగా ఉపాధ్యాయులను నియమించడంతో పాటు అన్ని వసతులు కల్పించి మెరుగైన విద్య అందించాలన్నారు. అలాగే ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల నాయకులు సూర్యవంశం రాములు, బాబు నాయక్, రవినాయక్, ధర్మనాయక్, సింగిల్ విండో డైరెక్టర్ బిలియన్ నాయక్, ఆర్.ఆర్ బాలు నాయక్ మహిళా సంఘం అధ్యక్షురాలు చిట్టెమ్మ, సోమ్లా నాయక్ పాల్గొన్నారు.

సమాధులను పరిశీలించిన అధికారులు



నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని సర్వే నెంబర్1, 2, 517లో గల కబ్రస్థాన్‌లోని సమాధుల ధ్వంసంపై ముస్లిం మత పెద్దలు ఇచ్చిన ఫిర్యాదు మేరకు సోమవారం తహసీల్దార్ రాజు, ఎస్సై నరేందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గాయత్రి రవికుమార్ యాదవ్, మున్సిపల్ వార్డు అధికారులు వాటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ వారం రోజుల్లో ముళ్లపొదలను తొలగించి పకడ్బందీగా సర్వే నిర్వహిస్తామన్నారు. సమాధుల ధ్వంసంపై కేసు నమోదయ్యిందని విచారణ చేపడుతున్నామన్నారు. ఓ వ్యక్తి తన స్వార్థం కోసం సమాధులను ధ్వంసం చేసి రోడ్డును నిర్మించుకోవాలని ప్రయత్నిస్తు న్నారని, దీనిపై సమగ్రంగా విచారణ చేపట్టి భవిష్యత్‌లో ఇలాంటి సంఘటనలు పునారావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని షబ్బీర్, రజాక్, ఫిరోజ్, వహీద్, అఖిల్, అఫ్రోజ్, ముజాహిద్, తదితరులు అధికా రులను కోరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నాగర్‌కర్నూల్
మంగళవారం | జూలై 23, 2024 | www.navatelangana.com

బీసీ కాలనీ సమస్యలు పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ- కందనూలు



నాగర్ కర్నూల్ పట్టణంలోని 17వవార్డు బీసీకాలనీలో కనీసమైన సౌకర్యాలు లేవని ఆ సమస్యలు పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందికొండ గీత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాలనీలో కనీసం రోడ్లు లేవని వరి నాట్లు వేస్తూ సోమవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దాదాపు 18 సంవత్సరాలు క్రితం కాలనీ ఏర్పడిందని కనీసం రోడ్లు డ్రైనేజీ కరెంటు వ్యవస్థ లేదని ఆవేదన వ్యక్తం చేశారు చిన్న వర్షానికి రోడ్లు మొత్తం బురదమయమై నడవడానికి కూడా ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. అనేకసార్లు మున్సిపల్ కమిషనర్ కు తెలియజేసిన పట్టించుకునే పరిస్థితి లేదని వాపోయారు.కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ శ్రీనివాస్ మండల కార్యదర్శి అశోక్ నాయకులు రామయ్య రవి వెంకటయ్య ప్రసాద్ అంబేద్కర్ పాల్గొన్నారు

పలుగు తండకు బీటీ రోడ్డు వేయండి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ -అచ్చంపేట



లక్ష్మాపూర్ నుండి చెంచు పలుగు తండాకు బీటి రోడ్డు వేయాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దేశానాయక్, తండా ప్రజలు డిమాండ్ చేశారు. సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో మండల పరిధిలోని చెంచు పలుగు తండాలో గ్రామ ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా దేశానాయక్ మాట్లాడారు.2023 అక్టోబర్ లో చెంచు పలుగు తండ వరకు బీటీ రోడ్డు వేయాలని పనులు ప్రారంభించినారు. నిధులు లేవని రోడ్డు పనులు నిలుపేశారని తెలిపారు.ఫారెస్ట్ భూములకు పట్టాలు, ధరణి సమస్యలు పరిష్కారం చేయాలని, రేషన్ కార్డు లేని వాళ్లకు రేషన్ కార్డులు ఇవ్వాలని సీపీఐ(ఎం) బృందం దృష్టికి తీసుకొచ్చినట్లు తెలిపారు.ఇప్పటివరకు కూడా తండావాసులకు పట్టాలు ఇవ్వలేదు వెంటనే ఇవ్వాలన్నారు. అర్హులైన వారికి పింఛన్లు ఇచ్చి పరిష్కారం చేయాలని అన్నారు. లేనిచో ఈనెల 29వ తారీఖు నాడు అచ్చంపేట ఎమ్మార్వో ఆఫీస్ ముందు పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి ఎస్ మల్లేష్, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అఖిలేష్, తండా ప్రజలు రవీందర్, రవినాయక్, భాస్కర్ , మహిళలు దేవిలీ, పింప్లి , లక్ష్మి, టీకే నాయక్ ఉన్నారు.

'వీవోఏల సమస్యలను పరిష్కరించాలి '

నవతెలంగాణ- వంగూరు

రాష్ట్ర ప్రభుత్వం వీవోఏ లా సమస్యలను పరిష్కరించాలని వీవోఏ మండలాధ్యక్షులు మీసాల జంగయ్య ప్రధాన కార్యదర్శి బండపల్లి రామస్వామి ప్రభుత్వాన్ని కోరారు.వారు సోమవారం వంగూరు మండల కేంద్రానికి స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ వస్తే వినతి పత్రం ఇచ్చారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు వేచి చూసామని ఎమ్మెల్యే రాకపోవడంతో మేలుకు పంపిస్తామని తెలిపారు.ఎన్నో సంవత్సరాల తరబడి మహిళా సంఘాల సభ్యులకు సేవలు అందిస్తున్న కనీస వేతనాలకు నోచుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఇప్పటికైనా ప్రతినెల1వతేదీన వేతనాలు చెల్లించాలన్నారు .మిషన్ భగీరథ పనులను అప్పచెప్పకూడదని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షురాలు లక్ష్మి సహాయ కార్యదర్శి సువర్ణ కోశాధికారి రాఘవేందర్ కమిటీ సభ్యులు బాలస్వామి గంగా రవికిరణ్ విమలమ్మ రజిత వివిధ గ్రామాల్లో పనిచేస్తున్న వివోఏలు పాల్గొన్నారు.

బల్మూరు సమస్యలను పరిష్కరించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ - బల్మూరు

బల్మూరు గ్రామంలో ఆరో వార్డు పదో వార్డులలో సీసీ రోడ్లు వేసి రోడ్డుపై నీటి క్యూరింగ్ కోసం వేసిన మట్టిని తొలగించకపోవడంతో బురద మాయంగా మారిందని వార్డు ప్రజలకు నడవడానికి అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే తొలగించి సమస్యను పరిష్కరించాలని సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో గ్రామ కార్యదర్శికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి శంకర్ నాయక్, గ్రామ కార్యదర్శి ఆంజనేయులు లాల్ మమ్మద్, నాయకులు మధు మాసయ్య, వెంకటయ్య, ఆంజనేయులు, భారీమమ్ పాల్గొన్నారు.

బహుజనుల ఆరాధ్య దైవం సర్దార్ పాపన్న గౌడ్

నవతెలంగాణ -బిజినేపల్లి



బహుజనుల ఆరాధ్య దైవం సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ ను ఆదర్శంగా తీసుకొని తెగింపుతో లక్ష్యాన్ని సాధించాలని ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం నియోజక వర్గం లోని బిజినేపల్లి మండల కేంద్రంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ మంత్రి శ్రీని వాస్ గౌడ్,ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న తో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం సర్వాయి సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు కల్లుగీత నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

ప్రజా సమస్యలను పరిష్కరించాలి: సీపీఐ(ఎం)

నవతెలంగాణ- కొల్లాపూర్ రూరల్



నాగర్ కర్నూల్ జిల్లా, కొల్లాపూర్ మండల కేంద్రంలో గల రామాపురం గ్రామంలో నెలకొన్న పలు ప్రజా సమస్యలపై సోమవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అధ్యయనం చేసి గ్రామ పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కొల్లాపూర్ మండల కార్యదర్శి బి శివ వర్మ, రామాపురం గ్రామ కార్యదర్శి బత్తిని రాజు ,రవి, కురుమయ్య రామకృష్ణ, సుధాకర్, మంతయ్య తదితరులు పాల్గొన్నారు.

హమాలీ కార్మికులకు ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యం కల్పించాలి

నవతెలంగాణ - తిమ్మాజిపేట

హమాలి కార్మికులకు ఈఎస్ఐ ప్రావిడెంట్ ఫండ్ సౌకర్యం కల్పించి బీర్ బాటిల్ పేలి కాళ్లకు గాయాలు కాకుండా సంవత్సరానికి రెండు జతలు ఇవ్వాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఉన్న మద్యం గోదాం హమాలీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం అనేక అలుపెరుగని పోరాటాలు నిర్వహించి స్వతంత్రానికి ముందే అనేక కార్మిక చట్టాలను సాధించారన్నారు.స్వాతంత్రనంతరం భారత దేశంలో కార్మిక చట్టాల అమలు, కార్మిక హక్కుల కోసం పోరాడి అనేక చట్టాలను సాధించిన ఘన చరిత్ర ఉందని అన్నారు. కార్మికులకు అన్ని సంక్షేమ పథకాలు అందే వరకు వారి పక్షాన నిరంతరం పోరాటం నిర్వహిస్తామని అన్నారు. వచ్చే నెలలో నిర్వహించే శిక్షణ తరగతులు నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని సింగిల్ విండో మినీ ఫంక్షన్‌హాల్‌లో మూడు,నాలుగు తేదీలలో ఉంటుందని తెలిపారు. కార్మిక నాయకులు హాజరై విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మద్యం గోదాం హమాలీ కార్మికులు వెంకటయ్య ఆంజనేయులు, కృష్ణ, మధు, సి బాలయ్య, పి రాజు, ఉదయ్, నాగరాజు తదితరులు వున్నారు.

స్మిత సబర్వాల్ ను సస్పెండ్ చేయాలి

నవతెలంగాణ- కందనూలు

వికలాంగులను కించపరిచే విధంగా మాట్లాడిన స్మిత సబర్వాల్ ను వెంటనే సస్పెండ్ చేసి ఆమెపై ఎంక్వయిరీ చెయ్యాలని ప్రభుత్వానికి డిమాండ్ చేసిన వికలాంగుల హక్కుల జాతీయ వేదిక నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ వికలాంగుల రిజర్వేషన్ గురించి ఉన్నత హోదాలో ఉన్న అధికారిగా వారు మాట్లాడటం అంటే భారత రాజ్యాంగం ప్రకారం కేటాయించి న రిజర్వేషన్ విధానాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం పై వెంటనే ప్రభుత్వం ఈమెపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిచో వికలాంగుల సంఘాలతో తెలంగాణ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.

ఊరుకొండ మండల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి..

నవతెలంగాణ - ఊరుకొండ

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలను దృష్టిలో పెట్టుకొని.. ఏలాంటి ప్రమాదాలు చోటు చేసుకోక ముందే ఊరుకొండ మండల ప్రజలు ముందస్తుగా సాధ్యమైనంతవరకు అప్రమత్తంగా ఉండాలని జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి అన్నారు. సోమవారం ఊరుకొండ మండలంలోని జగినాలపల్లి గ్రామంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాల కారణంగా ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు లోను కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పాత పడిన ఇళ్ళల్లో.. పాత గోడల వద్ద ఉండకుండా చూసుకోవాలన్నారు. వాహన చోదకులు వర్షంలో వాహనాలు నడుపుతుంటే తగిన జాగ్రత్తలు తీసుకోవాలని.. బైకులపై వెళ్లేటప్పుడు వర్షంలో మూల మలుపుల వద్ద నెమ్మదిగా, జాగ్రత్తగా వెళ్లాలని సూచించారు.

ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించండి : కలెక్టర్

నవతెలంగాణ- కందనూలు



ప్రజావాణి ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫిర్యాదులను ఒకటికి రెండుసార్లు చదివి ఫిర్యాదు దారులతో మాట్లాడి సమస్యను తెలుసుకొని పరిష్కరిం చాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ జాప్యం చేయవద్దని తెలిపారు. సోమవారం 74 ఫిర్యాదులు కాగా అందులో వ్యక్తిగత సమస్య, భూ సంబంధిత సమస్యలు, ఉపాధి, ఉద్యోగ అవకాశాలు హాస్టల్ సీట్ల వంటివి ఉన్నాయన్నారు.అదనపు కలెక్టర్ కె సీతారామారావు, జిల్లా ప్రజా పరిషత్ సీఈవో గోపాల్ నాయక్, కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్ లు ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.

రాష్ట్రంలో గౌడ కులస్తులకు అండగా ఉంటాం

- రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు..
- పౌరుషానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న
- గౌడ కులస్తుల అభ్యున్నతికి ప్రణాళికాబద్ధంగా ముందుకు
- విద్యే అభివృద్ధికి మూలం
- ఈత, తాటి వనాల అభివృద్ధికి కృషి చేస్తాం
- సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ

నవతెలంగాణ- కందనూలు



తెలంగాణ రాష్ట్రంలో గౌడ కులస్తులకు అండగా ఉంటూ వారి అభివృద్ధికి సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రణాళికబద్ధంగా ముందుకు పోతామని రాష్ట్ర ఎక్సైజ్ టూరిజం సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. సోమవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత ఆర్అండ్‌బి అతిథి గృహం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన గౌడ కులస్తుల ఆరాధ్యుడు సర్దార్ సర్వాయి పాపన్న కాంస్య విగ్రహాన్ని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. అనంతరం స్థానిక సాయిగార్డెన్‌లో ఏర్పాటుచేసిన సభలో జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ పౌరుషానికి ప్రతీక సర్దార్ సర్వాయి పాపన్న అన్నారు. గౌడ సమాజం ఆయనను ఆదర్శంగా తీసుకొని ముందుకు పోవాలన్నారు. కల్లుగీత కార్మిక వృత్తిలో ఉన్న ఇబ్బందులు తనకు బాగా తెలుసునని, కార్మికుల సంక్షేమం కోసం వారి రక్షణ కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పాటుపడుతుందన్నారు. ఇప్పటికే తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈత చెట్లు ఎక్కి కల్లు సేకరించే కార్మికుల కోసం సేఫ్టీ కిట్లను అందిస్తుందన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయంలో కల్లుగీత కార్మిక సహకార సంఘాలకు 5 ఎకరాల చొప్పున ఈతవనాలు పెంచడానికి భూములు అందించడం జరిగిందన్నారు. ప్రస్తుతం కూడా అవకాశం ఉన్నచోట్ల ప్రభుత్వ భూములు అందుబాటులో ఉంటే వనాలను ఏర్పాటు చేస్తామన్నారు. దీనికి తోడు సాగునీటి ప్రాజెక్టుల కాలువల ఇరువైపులా ఆనకట్టలపై చెరువులు కుంటల ఆనకట్టలు చుట్టుముట్టు ఈత తాటి వనాలలు ఖర్జూర చెట్లను పెంచడానికి కృషి చేస్తామన్నారు. హరితహారం కార్యక్రమంలో ఇప్పటికే ఈత చెట్లను నాటడం జరిగిందన్నారు. భవిష్యత్తులో ఒక ప్రణాళికబద్ధంగా తక్కువ సమయంలో ఎక్కువ కల్లు అందించే మేలురకం చెట్లను అందుబాటులోకి తీసుకు వస్తామన్నారు. గీత కార్మికులు ఈ ఒక్క వృత్తినే కాకుండా ఇతర వృత్తులు వ్యాపారాలపై కూడా దృష్టి సారించాలన్నారు. గౌడ కులస్తుల పిల్లలను మంచిగా చదివించాలని ప్రభుత్వ ఉద్యోగాలే కావాలని చదివించడం కన్నా ఇతర రంగాలలో స్థిరపడే విధంగా ఉన్నత విద్యను తమ పిల్లలకు అందించేందుకు ముందుకు రావాలన్నారు. సాఫ్ట్ వేర్ రంగాలతో పాటు ఇతర రంగాలలో దేశ విదేశాలలో ఉపాధి అవకాశాలు పొందవచ్చు అన్నారు. 70 ఏళ్లుగా నాలుగు లక్షల ఉద్యోగాలు ఉంటే ఒక్క హైదరాబాదులో సాఫ్ట్వేర్ రంగంలో ఐదు లక్షల ఉద్యోగాలు ప్రైవేట్ సెక్టార్ లో చేస్తున్నారని మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. కోటి 20 లక్షల ఈతా తాటి చెట్ల పెంపకం డ్రిప్ ఇరిగేషన్ వంటి పథకాలను అందించడం జరిగిందన్నారు.అనంతరం శాసనమండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్ మాట్లాడుతూ సర్వాయి పాపన్న చరిత్రను ప్రతి ఒక్కరూ గుర్తించుకోవాలన్నారు. సర్వాయి పాపన్న సమాజంలో అన్ని వర్గాలను కలుపుకొని పోరాడిన గొప్ప మహనీయుడన్నారు. కలుగీత కార్మికులకు వాహనాలతో పాటు ఇతర సంక్షేమ పథకాలను అందించాలని కోరారు. వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో సొసైటీలకు ఇచ్చిన ఐదు ఎకరాల భూమి పథకాన్ని కొనసాగించాలని కోరారు. ఒక గౌడ కులం బాగుపడితే ప్రత్యామ్నాయంగా ఎనిమిది కులాలు బాగుపడతాయని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గీత కార్మికులకు సేఫ్టీ కిట్లను అందించడం అభినందనీయమన్నారు. మాజీ ఎంపీ మధుయాసి గౌడ్ మాట్లాడుతూ గీత కార్మికులకు తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పెన్నిధి అన్నారు. అధికారంలో వచ్చిన వెంటనే గీత కార్మికుల సేఫ్టీ కోసం కిట్లను అందించారన్నారు. ప్రభుత్వ భూముల్లో ఈతవనాలు పెంచడానికి అవకాశం కల్పించాలని, కల్తీకల్లు పేరుతో కలు దుకాణాలను బంద్ చేయవద్దని కోరారు. ఎస్సీ ఎస్టీ బీసీ ల సామాజిక న్యాయం కోసం సర్వాయి పాపన్న యుద్ధం సాగించారన్నారు.ఎమ్మెల్యేలు వంశీకృష్ణ, డాక్టర్ కూచకుల్లా రాజేష్ రెడ్డి లు మాట్లాడుతూ సర్దార్ పాపన్న ఈ సమాజానికి స్ఫూర్తిదాయకమన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాల కోసం పోరాటం సాగించారని అన్నారు. ఐదుగురు మొగల్ రాజుల సామ్రాజ్యాన్ని పతనం చేసిన గొప్ప ధీరుడు అన్నారు.సమావేశానికి జిల్లా అధ్యక్షులు మల్లయ్య గౌడ్ నిర్వాహకులు మాజీ ఎంపీపీ సూర్య ప్రకాష్ గౌడ్ ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి మాజీ మంత్రి శ్రీనివాసగౌడ్, మాజీ శాసన మండలి సభ్యులు స్వామి గౌడ్ ,అచ్చంపేట ఎమ్మెల్యే వంశీకృష్ణ ,కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకులు మాజీ ఎంపీ మధు యాష్కి గౌడ్, బీసీ సంఘాల నాయకులు గౌడ నేతలు పాల్గొన్నారు.

మొక్కలను కాపాడాల్సిన బాధ్యత తీసుకోవాలి : కలెక్టర్

నవతెలంగాణ -కందనూలు



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రతి ఒక్కరు తమకు ఇచ్చిన లక్ష్యాన్ని పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వన మహోత్సవ సమీక్షా సమావేశం నిర్వహించారు.జిల్లాలోని అన్ని విభాగాలకు సంబంధించిన అధికారులు హాజరైన సమీక్షా సమావేశం లో రాష్ట్రప్రభుత్వం నాగర్ కర్నూల్ జిల్లాకు నిర్దేశించిన 40 లక్షల మొక్కలు నాటే కార్యక్రమాన్ని జూలై 31 నాటికి పూర్తి చేయాలని ,ప్రతి డిపార్ట్మెంట్ కు కేటాయించిన లక్ష్యాలకు అనుగుణంగా మొక్కలు నాటి వాటికి జియో ట్యాగింగ్ చేయాలని కలెక్టర్ అధికారులను అదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో జిల్లా స్థాయి అధికారులతో వన మహోత్సవం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లా డుతూ... జిల్లాలోని అధికారులు, ఆయా శాఖల కు వన మహోత్సవం లో నాటాల్సిన మొక్కలకు సంబంధించిన లక్ష్యాన్ని ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంలో జిల్లా స్థాయి అధికారులు తమ శాఖ ఆధ్వర్యంలో ఎన్ని మొక్కలు నాటారనే విషయాలను అధికారులను కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. అయితే ఇప్పటి వరకు జిల్లా వ్యాప్తంగా ఎన్ని మొక్కలు నాటారు ? వాటి పరిస్థితి ఎలా ఉంది ? అనే విషయాలను శాఖల వారీగా కలెక్టర్ అడిగి తెలుసుకొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ స్థలాలు, పాఠశాలలు, హాస్టళ్ళు, ప్రభుత్వ ఆఫీసుల పరిసరాల్లో దేవస్థాన భూములలో, నీటి కాలువల వెంబడి అధిక మొత్తంలో. విరివిగా మొక్కలను నాటాలన్నారు. మొక్కలు నాటడంతోనే సరిపోదని... వాటిని సంరక్షించాల్సిన బాధ్యత కూడా అధికారులపై ఉందన్నారు. అందుకు గాను నాటిన మొక్కలకు వాటికి అవసరమైన రక్షణ చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సీతా రామ రావు, జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడీ, , జెడ్పి సీఈఓ ,గోపాల్, డి ఆర్ డి ఏ ,చిన్న ఓబులేసు, డి పి ఓ కృష్ణ, జిల్లాలోని వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు జరగకుండా చూడాలి: కలెక్టర్

జిల్లాలోని 88 చెంచు పెంటల్లోని బడి ఈడు చెంచు బాల బాలికలు వివిధ రకాల పనుల్లో పనిచేస్తున్న చెంచు బాల బాలికలను గుర్తించి వారిని బడుల్లో చేర్పించి, వారికి మెరుగైన విద్యను అందించాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ కె సీతారామారావు, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రోహిత్ గోపిడి తో కలిసి బడి ఈడు కలిగిన చెంచు పిల్లలను బాల కార్మిక పనుల నుండి విముక్తి కల్పించి, మెరుగైన విద్యను అందించేందుకు స్త్రీ శిశు సంక్షేమ, లేబర్, ఐటిడిఏ అధికారులతో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.....నాగర్ కర్నూల్ జిల్లాలోని 88 చెంచుపెంటల్లో నివసిస్తున్న చెంచు పిల్లలను వివిధ రకాల పనుల్లో పనిచేయిస్తున్న వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా చెంచు పిల్లలతో పని చేయిస్తున్న యజమానులపై కేసులు నమోదు చేయా లన్నారు. స్త్రీ శిశు సంక్షేమ, సాంస్కృతిక సారథి కళాకారులతో అన్ని చెంచు పెంటల్లో నివసిస్తున్న చెంచు పిల్లల తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలి.ఈ సమా వేశంలో జిల్లా స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారిని రాజేశ్వరి, జిల్లా లేబర్ అధికారి రాజ్ కుమార్, చైల్డ్ ప్రొటెక్షన్ చైర్మన్ లక్ష్మణ్ రావు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి శ్రీశైలం గౌడ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలపై అధ్యయన యాత్ర

నవతెలంగాణ- కోడేరు



మండల పరిధిలోని జనుంపల్లిలో సీపీఐ(ఎం) ప్రజా సమస్యలపై అధ్యయన యాత్రలో భాగంగా గ్రామంలోని వివిధ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని సర్వే చేశారు.ప్రధానంగా ఎస్సీ కాలనీలో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉంది. గత నాలుగు నెలల నుండి వీధి దీపాలు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నట్లు గ్రామస్తులు తెలిపారు. ఊర చెరువు నుండి ఎస్సీ కాలనీ మీదుగా వెళ్లే పాఠశాలను తక్షణమే మరమ్మతులు చేయాలన్నారు. చేయకపోతే పారిశుధ్య లోపం వల్ల కాలనీ అంతా అనారోగ్యం పాలయ్యే అవకాశం ఉందన్నారు. ఎస్సీ కాలనీలో సుమారు వందమందికి 86 ఎకరాల భూమి ఓఆర్సీ వచ్చినప్పటికీ అధికారులు తమ పేరధరణిలో అమలు చేయడం లేదన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి పి. నరసింహ, జనుంపల్లి గ్రామ శాఖ కార్యదర్శి శివశంకర్,వరప్రసాద్, నాయకులు రామస్వామి, నాగరాజు ,శివ, ధర్మేందర్, మహేందర్, శ్రీను పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మమ్మ ప్రథమ వర్ధంతి

నవతెలంగాణ- వంగూరు

వంగూర్ మండల కేంద్రానికి చెందిన మాజీ సర్పంచ్ వేనేపల్లి మాజీ సర్పంచ్ గణేష్ రావు మాతృమూర్తి కీర్తిశేషులు వేనపల్లి లక్ష్మమ్మ ప్రథమ వర్ధంతి నిర్వహించారు. కార్యక్రమంలో నాగర్ కర్నూల్ మాజీ ఎంపీ పోతుగంటి రాములు మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పాల్గొని వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వీరి కుటుంబం ప్రజా సేవకే అంకితమని గుర్తుచేశారు. పేదలకు భూమి పంచాలని పోరాటంలో నరసింహరావు పాత్ర ఉన్నదన్నారు. కార్యక్రమంలో శ్రీపతి రావు నారాయణ రావు శేఖర్ రెడ్డి కే వీ ఎస్ రెడ్డి రామకృష్ణ రెడ్డి, ఆనంద్ రెడ్డి ,మదన్ రెడ్డి ,మాజీ సర్పంచ్ లు అంజన్ రెడ్డి ,లింగమయ్య ,మారం రాజు,నాగయ్య గౌడ్, శ్రీనివాస్, మల్లేష్, నాయకులు తదితరులు ఉన్నారు.

యాపట్ల వడ్డెర సంఘం నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని గ్రామం యాపట్లలో సోమవారం వడ్డెర కుల బంధువుల సమావేశం మండల వడ్డెర కుల సంఘం అధ్యక్షులు పసుపుల నరసింహ అధ్యక్షతన నిర్వహించారు. సమావేశ అనంతరం యాపట్ల గ్రామం వడ్డెర కుల నూతన కమిటీని ఏకగ్రీవంగ ఎన్నుకున్నట్లు మండల వడ్డెర కుల సంఘంఅధ్యక్షులు పసుపుల నరసింహ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అధ్యక్షులు ఓర్సు బంగారయ్య, ఉపాధ్యక్షులుగా దాసర్ల లాలస్వామి, ప్రధాన కార్యదర్శి, ఓట్స్ రమేష్. కోశాధికారి, దాసర్ల బాల్ లింగం,సహాయక కార్యదర్శి, మార్ల వెంకటయ్య, సలహాదారులుగా దండుగుల రాజు, దాసర్ల రాజు, మార్ల బాలస్వామి లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులుగా పి. నరసింహ ఉపాధ్యక్షులు, ఈ.మల్లేష్, డి. మద్దిలేటి,ప్రధాన కార్యదర్శి జె.రాజు ,సహాయక కార్యదర్శి, డి. నరేష్ మండల కమిటీ సంఘం నాయకులు, గ్రామ వడ్డెర కులస్తులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు ఫిక్స్‌డు వేతనం రూ.18 వేలు ఇవ్వాలి : సీఐటీయూ

నవ తెలంగాణ- కందనూలు



తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు సోమవారం ఆశ వర్కర్లకు ఫిక్స్ డు వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ఆశా వర్కర్లకు ఎగ్జామ్ పెట్టే పద్ధతి రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఏవోకి ఇచ్చారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు మాట్లాడుతూ ఆశా వర్కర్లు సమ్మె చేస్తున్న సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆశ వర్కర్లకు ఫిక్స్ వేతనం రూ.18వేలు, ఉద్యోగ భద్రత ప్రమాద బీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇస్తామని హామీ ఇచ్చింది. ఆశాల సమస్యల పరిష్కారం కోసం ఐఏఎస్ అధికారి ఆధ్వర్యం లో కమిటీ వేస్తామని చెప్పింది. ఆశా వర్కర్ల సమ స్యలను ఇబ్బందులను పరిశీలించి ఒక నివేదికను తయారు చేసి అమలు చేస్తామని చెప్పడం జరిగింది. ఆ శాఖ కమిషనర్ గారు కరోనా రిస్క్ అలవెన్స్, పీఆర్సి, ఏరియర్స్, 50 లక్షల ఇన్సూరెన్స్, మట్టి ఖర్చులకోసం 50 వేల రూపాయలు ఇస్తామని హామీలు ఇవ్వడం జరిగింది, అదేవిధంగా స్థానికంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలని జిల్లా వైద్యాధికారికి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన సమస్యలు పరిష్కారం కాలేదని ఆయన అన్నారు పై సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు పై సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 30న చలో హైదరాబాద్ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలోసీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి వర్ధం పర్వతాలు, ఉపాధ్యక్షులు పొదిల రామయ్య ,కోశాధికారి గుంపల్లి అశోక్, ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు కళావతి, ప్రధాన కార్యదర్శి చెన్నమ్మ ,వర్కింగ్ ప్రెసిడెంట్ రజిత జిల్లా ఉపాధ్యక్షురాలు శ్రీదేవి, శివలీల, వసుంధర, కృష్ణవేణి కృష్ణమ్మ సువర్ణ, లక్ష్మి, గౌరమ్మ, నాగమణి, అలివేల భాగ్యమ్మ, పాల్గొన్నారు.

'బాధితులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్పగించాలి '

నవతెలంగాణ- కల్వకుర్తి



లక్కీ డీప్ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్పగించాలని డిమాండ్ తో సిపిఎం ఆధ్వర్యంలో సోమవారం కల్వకుర్తి మున్సిపాలిటీ పరిధిలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద ధర్నా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయం నుంచి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా నాయకులు అంజనేయులు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో ఏడాది క్రితం జిల్లా కలెక్టర్ సమక్షంలో లక్కీ డిప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేసినప్పటికీ ఇప్పటికీ లబ్ధిదారులకు ఇండ్లు కేటాయించలేదని ఆయన అన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఇండ్ల పంపిణీ జరగలేదని తెలంగాణలో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సైతం ఇండ్ల పంపిణీ విషయంలో నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. అనేకమంది బాధితులు అద్దె ఇళ్లలో నివాసం ఉంటూ అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆయన గుర్తు చేశారు. స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెంటనే స్పందించి లక్కిడి ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు వెంటనే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు అప్పగించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. రాజకీయాలు పక్కన పెట్టి ప్రజల సంక్షేమం కోసం పనిచేయాలని ఆయన కోరారు ఈ సందర్భంగా బాధితులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు ఏపీ మల్లయ్య, చింత ఆంజనేయులు, బాల్ రెడ్డి, బాలస్వామి, జగన్, కిషోర్ తో పాటు డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ధిదారులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

సహకారం సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ - తెలకపల్లి

ప్రభుత్వం మరియు దాతలు అందిస్తున్న సహకారాన్ని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు విద్యలో రాణించాలని మాజీ ఉపసర్పంచ్ పి కరుణాకర్ అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఆలేరు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివే175 మంది విద్యార్థులకు పదివేల రూపాయల విలువ గల టై మరియు బెల్టులను విద్యార్థులకు పంపిణీ చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంది తన వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు. అనంతరం దాత మాజీ ఉపసర్పంచ్ కరుణాకర్ ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి నరహరి, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

నవోదయలో ఘనంగాఎన్ఈపీ వార్షికోత్సవాలు

నవతెలంగాణ- బిజినేపల్లి

మండలంలోని వట్టెం గ్రామంలో కేంద్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు వట్టెం జవహర్ నవోదయ విద్యాలయాలు జాతీయ విద్యా విధానం 2020 నాలుగవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని "శిక్షా వారోత్సవము" సోమవారం నాడు ఘనంగా ప్రారంభమైంది.ఈ వారోత్సవాలలో భాగంగా మొదటి రోజు ప్రిన్సిపాల్ పి భాస్కర్ కుమార్ అధ్యక్షతన ప్రారంభోత్సవ కార్యక్రమం జరిగింది. విద్యాలయ సిబ్బంది ,విద్యార్థుల సమక్షంలో సరస్వతి మాతకు మాలాలంకరణ చేసి, జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమం మొదలైంది. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు, ఉపాధ్యాయులు ,ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జాతీయ విద్యా విధానము 2020 లో ఉన్నటువంటి ముఖ్య అంశాలను చాటి చెబుతూ, దేశంలో భావితరానికి సరిపోయేటటువంటి నూతన విద్య విధానాలను విజయవంతంగా అమలుపరిచి నాలుగు సంవత్సరాలు పూర్తయినదని అన్నారు. నూతన విద్యా విధానంతో మన దేశం విద్యారంగంలో ప్రపంచ దేశాలకే మార్గదర్శిగా మారిందని విద్యార్థులకు మరింత జ్ఞానాన్ని, అభ్యసనాన్ని, వృత్తి నైపుణ్యాన్ని అందించడంలో నూతన విద్యా విధానం తోడ్పడుతుందని వక్తలు పేర్కొన్నారు.ఈ సందర్భంగా పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ చెప్పారు. మొదటి రోజైన సోమవారం నాడు విద్యార్థులు ఉపాధ్యాయులు కలసి వివిధ సబ్జెక్టులలో వివిధ పాఠ్యాంశాల ఆధారంగా పలు విద్యా బోధన - అభ్యసన ప్రక్రియలను , మెటీరియల్ ను తీసిన తయారుచేసి ప్రదర్శించారు.

ప్రజాసమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి : సీపీఐ(ఎం)

నవతెలంగాణ పెంట్లవెల్లి

మండల పరిధిలోని జటప్రోలు గ్రామంలో సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో పార్టీ బృందం వివిధ కాలనీలో ఉన్న సమస్యలను తెలుసుకున్నారు.సమస్యలను పరిష్కారం చేయాలని జటప్రోలు గ్రామపంచాయతీ కార్యదర్శి రెజీనా సుల్తానాకు వివిధ సమస్యలతో కూడిన వ్యక్తి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా నాయకులు ఈశ్వర్ ,మండల నాయకులు హనుమంతు, గోపాలు, ఆంజనేయులు, తిమ్మస్వామి, ఎస్ఎఫ్ఐ డివిజన్ అధ్యక్షులు ఎస్ తరుణ్, కృష్ణయ్య, బాలేశ్వర్, దేవరాజు, బాలకృష్ణ, పరశురాముడు తదితరులు పాల్గొన్నారు.

పాతమిద్దెల్లో ఎవరూ ఉండొద్దు-ఎస్ఐ

నవతెలంగాణ- పెంట్లవెల్లి

పాతమిద్దెల్లో ఎవరూ ఉండొద్దని ఎస్సై రామన్ గౌడ్ అన్నారు. మండల కేంద్రంలోని మల్లేశ్వర గ్రామంలో సోమవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా గ్రామంలోని పలు ఇళ్లను పరిశీలించినటువంటి ఎస్సై రామన్ గౌడ్ వర్షాకాలం రీత్యా పట్టిమిద్దల్లో కూలిపోయినటువంటి గోడల్లో ఎవరు ఉండకూడదని తెలిపారు.అలాగే బోయ రాములమ్మ, పసుల లక్ష్మయ్య ఇళ్లను పరిశీలించిన ఎస్సై ఇండ్లు శిథిలావస్థకు చేరాయని ఎట్టి పరిస్థితుల్లో ఇటువంటి ఇళ్లలో ఉండకూడదని ఇప్పటికే అనేక ప్రదేశాలలో ఇల్లు కూలి అనేకమంది కుటుంబ సభ్యులు మరణించారని ఇటువంటి దుర్ఘటన మండల కేంద్రంలో ఎక్కడ చోటు చేసుకోకూడదని ఆయన వారికి సూచించారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ బాలరాజు యాదవ్, డిష్ రవి, పసుల రాజు, తొండ రాజు, రాముడు, శేఖర్, జె కురుమయ్య, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ కార్యాలయానికి 11 ఫిర్యాదులు :ఎస్పీ

నవతెలంగాణ -నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుండి 11 మంది ఫిర్యాదుదారులు వచ్చారని ఎస్పీ గైక్వాడ్ వైభోగమే తెలిపారు. సమస్య న్యాయం కోసం 5 మంది, భూమి పంచాయతీలకు సంబంధించి 6 మంది వచ్చారని చెప్పారు. అనంతరం సంబంధిత పోలీసు అధికారులకు ఫిర్యాదుదారుల యొక్క సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ ఆదేశించారు.

నవతెలంగాణ
నారాయణపేట
మంగళవారం | జూలై 23, 2024 | www.navatelangana.com

సివిల్ ఫిర్యాదులను ..
కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలి : ఎస్పీ



నవ తెలంగాణ - నారాయణపేట

సివిల్ ఫిర్యాదులను కోర్టు ద్వారా పరిష్కరించుకోవాలని ఎస్పీ యోగేష్ గౌతమ్ పేర్కొన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో బాగంగా జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదులను జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ బాధితుల నుంచి మొత్తం12 ఫిర్యాదులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చిన ఫిర్యాదులను చట్టప్రకారం పరిశీలించ వలసిందిగా సంబంధిత సీఐ, ఎస్ఐ లకు సూచించారు. భూములకు సంబంధించన ఎలాంటి సమస్యలు ఉన్న కోర్టు ద్వారానే పరిష్కరించుకోవాలని ఫిర్యాదుదారులకు సూచించారు. అధికారులు బాధితులు తీసుకొవచ్చే ఎలాంటి ఫిర్యాదులు పెండింగ్లో ఉంచరాదని , వాటిని వెంటనే పరిష్కరించాలని ఫోన్లో మాట్లాడి సంబంధిత అధికారులకు సూచించారు. ఫిర్యాదులు పెండింగ్లో ఉంటే వాటికి సంబంధించిన సమా చారాన్ని బాధితులకు తప్పకుండా తెలపాలని సూచించారు.శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం పని చేస్తుందని, పోలీసులు ప్రజల మన్ననలు పొందే విధంగా విధులు నిర్వర్తించి వారికి సరైన న్యాయం అందించి భరోసా, భద్రత కల్పించాలని సూచించారు. ప్రస్తుతం అధునాతన టెక్నాలజీ పెరుగుతున్నందున సైబర్ నేరాలు కూడా పెరుగుతున్నాయి. కావున ప్రజలు సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఒక వేల సైబర్ నేరాలకు గురైతే డయల్ 100 లేదా 1930 కి కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్పీ కోరారు.

కరాటేలో పేట విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ - నారాయణపేట

హైదారాబాద్ లోని యూసుఫ్ గూడ ఇండోర్ స్టేడియంలో ఈ నెల 21న మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన బ్లాక్ బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలో నారాయణపేట జిల్లాకు చెందిన విద్యార్థులు సుదీప్ గౌడ్, గడ్డమీది నితిన్, ఆరాధ్య ఏంజెల్, అభిలాష్ లు ఉత్తమ ప్రతిభ కనబరచి కరాటే లో బ్లాక్ బెల్ట్ సాధించినట్లు కరాటే శిక్షకుడు మాస్టర్ అశోక్ తెలిపారు. కరాటేలో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులకు శ్రీలంక మాస్టర్ స్టీఫెన్, కరాటే అకాడమీ ఫౌండర్ కేశవ్ గౌడ్, మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్‌లు కరాటే బెల్ట్‌లు, సర్టిఫికెట్ అందజేసి అభినందించారు.

మొక్కలు నాటి సంరక్షించాలి
- ఏపీవో సత్య ప్రకాష్



నవ తెలంగాణ - ఊట్కూర్

ప్రతి ఒక్కరూ మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ఏపీఓ సత్య ప్రకాష్ అన్నారు. మండలంలోని పగిడిమారి గ్రామంలోని హనుమాన్ దేవాలయం నుంచి వల్లంపల్లి రోడ్డు కు నూతన మొక్కలను నాటి వాటి చుట్టూ ముళ్ళకంపను చుట్టించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రభుత్వ నిబంధనల ప్రకారం మొక్కలు నాటాలని సూచించారు ప్రభుత్వ లక్ష్యం ప్రకారం మొక్కలు నాటి వాటిని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. పనిచేస్తున్న కూలీలతో మాట్లాడి వివరాలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం టెక్నికల్ అసిస్టెంట్ పగిడి మారి గ్రామ సీనియర్ మేట్ ఇస్మాయిల్‌తోపాటు కూలీలు తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్‌కు వినతి



నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో సోమవారం బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని బీజేపీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్ సునీతకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఓబీసీ అధ్యక్షుడు శ్రీని వాస్ గౌడ్, తిరుపతి రెడ్డి, మాట్లాడుతూ ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన హామీలు వెంటనే నెరవేర్చాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బీసీలతో పాటు రాష్ట్రంలో అన్ని కలెక్టరేట్లు ముట్టడి చేస్తామని హెచ్చరించారు. సందర్భంగా కామారెడ్డి లో జరిగిన సభలో ప్రవేశపెట్టిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మరికల్ మండల బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఏం వేణు ,రాజేష్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికార ప్రతినిధి రవి కుమార్ ,జిల్లా ఓబిసి మోర్చా ఇంచార్జీ లక్ష్మణ్,ఓబిసి మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీరామ్ ,ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు సురేందర్ గౌడ్, ఓంప్రకాష్ , వెంకటేష్, నిఖిల్ నరేష్, నరేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీవోకు కృతజ్ఞతలు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్ లోని ఉర్దూ మీడియం ప్రాథమిక పాఠశాల ఆసియా ఫల్పియా మదర్సకు వెళ్లే రోడ్డుపై వర్షం నీలిచిపోయాయి. దీంతో విద్యార్థులు పాఠశాలకు వెళ్లడానికి ఇబ్బందికరంగా మారింది. ఈ విషయాన్ని ఎంపీడీవో ధనంజయ గౌడ్ దృష్టికి రాగా వెంటనే స్పందించి రోడ్డుపై నిలిచిన వర్షపు నీరును వెళ్లడానికి అలాగే రోడ్డుకు ఇరువైపున ఉన్న కంపచెట్లు పిచ్చి మొక్కలను తొలగించే పనులు చేయించారు . వెంటనే స్పందించి సమస్య పరిష్కరించిన ఎంపీడీఓ ధనుంజయ గౌడ్ కు వీధి ప్రజలు , విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాలకు చెందిన వారు సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకున్నారని కలెక్టర్ తెలిపారు.ప్రజావాణి కార్యక్రమంలో వివిధ శాఖలకు సంబంధించి మొత్తం 49 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ఆర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ గరీమా నరుల, అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, ఆర్డీఓ మధుమోహన్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలి : సీఐటీయూ

నవ తెలంగాణ - నారాయణపేట

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని ఆశా యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు జీ.వెంకట్రామరెడ్డి, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బాల్‌రామ్, ఆశా వర్కర్ల యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణిలు డిమాండ్ చేశారు. సోమవారం గత ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేయాలని సీఐటీయూ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని మున్సిపల్ పార్క్ వద్ద ఆశా వర్కర్లు ధర్నా నిర్వహించారు. జిల్లా కేంద్రంలో ప్రధాన రహదారుల గుండా ర్యాలీ నిర్వ హించారు. అంతకుముందు మున్సిపల్ పార్క్ వద్ద సీఐ టీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో చేసిన 15 రోజుల సమ్మె హామీలు అమలు చేయాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను ఫిబ్రవరి 9న ఆరోగ్యశాఖ కమిషనర్ కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెరుగుతున్న ధర లకు అనుగుణంగా పారితోషికాలను రూ.18 వేలు ఫిక్స్ వేతనంగా నిర్ణయించాలని అన్నారు. ఆశాలకు గత గత 20 ఏళ్ల నుంచి గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు అందు బాటులో ఉంటూ సర్వీసు నిర్వహిస్తున్న వారికి పరీక్ష పేరుతో తొలగించాలని నిబంధనను ఎత్తి వేయాలని అన్నారు. గతంలో ఇచ్చినట్టుగానే ఆశా వర్కర్ల వేతనాలు ప్రతినెల ఐదో తారీకు లోపు వారి అకౌంట్లో జమ చేయాలని కోరారు. ఆశా వర్కర్లకు ప్రమాద బీమా సౌక ర్యాన్ని రూ.50 లక్షలు ఇవ్వాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ. 5 లక్షలు ఇవ్వాలని , ఇస్తున్న పారితోషికంలో సగం పెన్షన్ రూపంలో ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజులతో వేతనం కూడిన ప్రభుత్వం ఇవ్వాలని, ఆరు నెలలతో కూడిన మెడికల్ సెలవులు కూడా ఇవ్వాలని కోరారు ఆశా వర్కర్ల డిమాండ్లు పరిష్కారం చేయకపోతే చలో హైదరాబాద్ కమిషనరేట్ కార్యాలయాన్ని ముట్టడి చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు గోవిందరాజ్, జోషి, యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ ,మాట్లాడారు. నాయకులు శశికళ అను రాధ రాధిక, నాగమణి శాంతి ,పద్మబాలామణి, శివమ్మ, షభేరా, జైనాభి, అమృతమ్మ,పాటూ జిల్లాలోని వివిధ పీహెచ్ సీ ల నుంచి 550 మంది ఆశావర్కర్లు పాల్గొన్నారు.



మౌలిక వసతులు కల్పించాలి : ఎస్ఎఫ్ఐ

నవ తెలంగాణ - నారాయణపేట



విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, మండల నాయకులు గణేష్ డిమాండ్ చేశారు. భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల సర్వేలో భాగంగా సోమవారం నారాయణపేట జిల్లా దామరగిద్ద మండల పరిధిలోని క్యాతన్ పల్లి జెడ్పీహెచ్ఎస్‌లో సర్వే నిర్వహించారు. విద్యార్థుల సమస్యలను ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు మోహన్, మండల నాయకులు గణేష్ అడిగి తెలుసుకున్నారు. జెడ్పీహెచ్ఎస్‌లో సోషల్, హిందీ పాఠ్య పుస్తకాలు రాలేదని విద్యార్థులు తెలిపారు. ఆట స్థలంలో పిచ్చి మొక్కలు, వర్షంపు నీటి తో నిండి ఉంది, టాయిలెట్ రూమ్స్ లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నా పరిస్థితి నెలకొందని అన్నారు. పాఠ శాలలో 232 మంది విద్యార్థులు చదువుతున్నారని, పాఠశాలలోమధ్యాహ్న భోజనం నాణ్యత లేకపో వడంతో విద్యార్థులు సరిగ్గా భోజనం చేయడం లేద న్నారు. మధ్యాహ్న భోజనం కార్మికులను ఈ విష యంపై అడిగితే గత పది నెలలుగా పెండింగ్లో బిల్లులు ఉన్నాయని , మేము అనేక అప్పులు తీసుకొని వస్తున్నాము, కానీ మాకు బిల్లు రాకపోవడం వల్ల మెనూ ప్రకారం భోజనం పెట్టలేము అని ,తక్షణమే తమ బిల్లులు విడుదల చేస్తే విద్యార్థుకు మంచి భోజ నాన్ని అందిస్తామని పేర్కొ న్నట్లు తెలిపారు. అనం తరం హైస్కూల్ గర్ల్స్ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలుగా శ్రీలత, కార్యదర్శిగా అక్షయ, ఉపాధ్యక్షురాలుగా కవిత, సహా కార్యదర్శిగా -మౌనిక, కోశాధికారిగా సింధుజతో పాటుగా 25మంది తోగర్ల్స్ కమిటీని ఎన్నుకున్నారు. బాయ్స్ కమిటీ లో అధ్యక్షుడు శివకుమార్, కార్యదర్శిగా మాహేష్, ఉపాధ్యాక్షరాలుగా రాంచేందర్,సహా కార్యదర్శిగా భీమేష్, కోశాధికారిగా రాందాస్‌లతో పాటు 23మందితో బాయ్స్ కమిటీని ఎన్నుకున్నారు.

చినుకుపడితే చిత్తడి.. చిత్తడే..!

నవతెలంగాణ - నారాయణపేట



నారాయణపేట మున్సిపాలిటీ పరిధిలోని వార్డ్ నెంబర్ 12 లో వర్షం వస్తే రోడ్డంతా చిత్తడి చిత్తడిగా మారుతోంది. వర్షాకాలం ప్రజలకు పొలాలకు వెళ్లడానికి చాలా ఇబ్బందిగా ఉందని గత కొన్ని సంవత్సరాలు నుంచి ఈ విధంగా ఉంటుందని కర్షకులు, వార్డు ప్రజలు తమ బాధను ఎవరికి చెప్పు కోవాలని సతమతమవుతున్నారు. కాలు తీసి కాటు పెట్టి నడవాలంటే ఇబ్బంది కరంగా ఉందని కాలు పెట్టిన జారి కింద పడతామేమోనని భయంతో ప్రజలు నరకయాతన ఎవరితో చెప్పాలో తెలియని పరిస్థితి నెలకొందని వాపోయారు. ఇదే మార్గాన గ్రామదేవతలకు వెళ్లడానికి కూడా ఇబ్బందికరంగా ఉందని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రాత్రి సమయాలలో రావాలంటే విద్యుత్ స్తంభాలు లేక విద్యుత్ సరఫరా లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నామని వార్డు ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రోడ్డు బాధను తట్టుకోలేక వార్డు ప్రజలు ఇంటికి చెందారూపంలో ఒక్కొక్కరూ. రూ. 500లు పోగు చేయాలని నిర్ణయించుకున్నారు. పోగైన డబ్బులతో మొరం వేయించుకోవాలని ఆలోచిస్తున్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు ఈ రోడ్డును పరిశీలించి తమకు రోడ్డు వేస్తే బాగుంటుందని వార్డు ప్రజలు, బాటసారులు కోరుతున్నారు. లేనియెడల వార్డు ప్రజలు అధిక మొత్తంలో కలెక్టరేట్ ముట్టడి చేస్తామని హెచ్చరించారు.

రోడ్డు ఇలా..
నడిచేది ఎలా..?



- సంవత్సరాల తరబడి బీటీకి నోచుకోని రోడ్డు

నవ తెలంగాణ - ఊట్కూర్

గ్రామాలు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని అనేకసార్లు సభలో అధికారులు ఎన్నికైన ప్రజాప్రతినిధులు చెప్తున్న మాటలు కానీ మండలంలోని కొత్తపల్లి గ్రామ రోడ్డు మాత్రం ఏళ్ల తరబడి మట్టి రోడ్డుగా దర్శనమిస్తోంది. బిజ్వార్ నుంచి కొత్తపల్లి అక్కనుండి ధన్వాడకు వెళ్లి మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని అనేకసార్లు ప్రజాప్రతినిధులకు అధికారుల దృష్టికి గ్రామస్తులు తీసుకువెళ్లిన ఇప్పటివరకు బీటీ రోడ్డు నోచుకో వడంలేదు. దీంతో ఉన్న మట్టి రోడ్డు గుంతలమైన మారి నిత్యం వాహనదారులు గ్రామస్తులు నరక యాతన పడాల్సి వస్తుందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకుని వెళ్లినప్పుడు మీ గ్రామ మట్టి రోడ్డును బీటీ రోడ్డు గా మార్చడానికి నిధులు మంజూరు చేయ డానికి కృషి చేయడం జరుగుతుందని అంటున్నారే తప్పా ఇది వరకు నిధులు మంజూరు కాక బీటీ రోడ్డు మారక మట్టి రోడ్ దర్శనమిస్తుందని ప్రజలు పేర్కొంటున్నారు. గ్రామంలో 150 కుటుంబాలు ఉన్నాయి . దాదాపు 750 జనాభా ఉంటున్నారు. ప్రత్యేక పాఠశాల ఒకటి నుంచి 5వ తరగతి వరకు కొనసాగుతోంది. ఆరవ తరగతిపై చదువులో నిమిత్తం పక్క గ్రామమైన బిజ్వ ర్ గ్రామానికి దాదాపు 40 మంది విద్యార్థులు చదువుల నిమిత్తం వెళ్లి గ్రామానికి నిత్యం వస్తుంటారు. గ్రామం నుంచి ధన్వాడ కు కళాశాల నిమిత్తం దాదాపు 15 మంది విద్యార్థులు నిత్యం వెళ్లి వస్తుంటారు.



వర్ష కాలంలో మరింత ఇబ్బంది..

వర్షాకాలంలో మరింత ఇబ్బందికరంగా మారిందని రోడ్డుపై గుంతలు ఏర్పడడంతో వర్షం నీరు చేరి ద్విచక్ర వాహనదారులు, ఆటోలు, బాటసారులకు ఎద్దుల బండి తో వెళ్తున్న రైతులకు రోడ్డుపై గుంతలు ఎక్కువగా ఉండడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అత్యవసర సమయానికి గ్రామానికి 108 వాహనం రావాలంటే జంకే పరిస్థితి నెలకొందని ప్రజలు వాపోతున్నారు.

ప్రజా ప్రతినిధులు,
అధికారులు స్పందించాలి..

గతంలో ఉన్న ప్రజాప్రతినిధులకు తమ గ్రామ మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని అనేకసార్లు కలిసి సమస్య చెప్పుకున్న ఇప్పటివరకు పరిష్కారం కాలేదని గ్రామస్తులు పేర్కొంటున్నారు. గ్రామానికి వచ్చినప్పుడు కూడా తమ గ్రామ ప్రధాన నెలకొన్న రోడ్డు సమస్య తెలపడం జరిగిందదని, ప్రస్తుతం ఉన్న మక్తల్ నియోజవర్గ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి దృష్టికి తీసుకుని వెళ్లడం జరిగిందని గ్రామ స్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి తమ గ్రామ మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

ప్రతినిత్యం ఇబ్బందులే..



మట్టి రోడ్డు ఉండడంతో ప్రతినిత్యం రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. అనేకసార్లు గత పాలకులకు ప్రస్తుత పాలకులకు తమ గ్రామ మట్టిరోడును బీటీ రోడ్డుగా మార్చాలని అనేకసార్లు గ్రామస్తులతో కలిసి విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడంలేదు. ఇప్పటికైనా గ్రామ మట్టి రోడ్డును బీటీ రోడ్డుగా మార్చాలి.

- ఆర్ నరసింహ ,గ్రామస్తుడు.

జాతీయస్థాయి కరాటే పోటీల్లో..
విద్యార్థుల ప్రతిభ



మక్తల్ : కర్నూలు జిల్లా ఆంధ్ర ప్రదేశ్ లో జూలై 21న నిర్వహించిన మొదటి ఇంటర్ స్టేట్ కరాటే పోటీలో మక్తల్‌కు చెందిన 7 మంది విద్యార్థులు పాల్గొని చక్కని ప్రతిభ కనబరిచారు. కటాస్‌లో అర్చన బంగారు పతకం , శశాంక్ కాంస్య పతకం, సీనియర్ విభాగంలో బట్టి మాయ బంగారు పతకం, ఫైట్ విభాగంలో తేజశ్రీ బంగారు పతకం, నితిక్ష కేతన్ రామ్ వెండి పతకం, దినేష్ శశాంక్ కాంస్య పతకం సాధించారు. గెలుపొందిన విద్యార్థులను కరాటే వ్యవస్థాపకులు , డ్రాగన్ షోటోకన్ కరాటే డు స్పోర్ట్స్ ఇండియా చీఫ్ అండ్ స్టాల్ చీఫ్ సలాంబిన్ ఉమర్ ఘనంగా సన్మానించారు. కరాటే చీఫ్ ఎగ్జామ్ విన్నర్ సి అంబ్రెష్ , వైస్ ప్రెసిడెంట్ కే అంజన్ ప్రసాద్ , టోర్నమెంట్ ఇంచార్జ్ ఊష , సెక్రటరీ మహమ్మద్ సలీం , కరాటే మాస్టర్స్ ధనుష్ , ధరణి , నవ్య శ్రీ, హరిప్రియ , నిహాల్ పాల్గొన్నారు.

ప్రాథమికోన్నత పాఠశాలలో టీఎల్ఎం మేళా



మక్తల్ : "శిక్ష సప్తాహ" కార్యక్రమంలో భాగంగా మొదటిరోజు మండల ప్రాథమికోన్నత పాఠశాల రుద్రసముద్రంలో సోమవారం ప్రభుత్వ ఆదేశాల మేరకు.. టీఎల్ఎం మేళా ఏర్పాటు చేశారు.టీఎల్ఎం ద్వారా విద్యార్థులకు విషయాలను అర్థం అయ్యేటట్లు బోధించడానికి ఉపయోగించడం జరుగు తుందని పాఠశాల హెచ్ఎం హేమలత వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కుమార్ , ప్రహల్లాధ్, ప్రమీల , విద్యార్థులు పాల్గొన్నారు

మరికల్ గురుకుల ప్రిన్సిపాల్‌గా నిర్మలాదేవి



నవతెలంగాణ - మరికల్

మరికల్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలకు నూతన ప్రిన్సిపాల్ గా నిర్మలదేవి సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ప్రిన్సిపాల్ ఎస్.అనురాధ మెదక్ జిల్లా టీజీఎస్ డబ్ల్యూఆర్ఎస్/ జూనియర్ కాలేజ్ గర్ల్స్ తూప్రాన్ కు బదిలీ అయ్యారు. సోమవారం బదిలీ అయిన ప్రిన్సిపాల్‌కు, నూతనంగా వచ్చిన ప్రిన్సిపాల్‌కు ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు పూలమాలతో శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో గురుకుల పాఠశాల ఉపాధ్యాయ బృందం, నాన్ టీచింగ్ స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టు 7న పంజాబ్‌లో
ఓబీసీ జాతీయ మహాసభలు
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్

నవ తెలంగాణ - కల్వకుర్తి

ఆగస్టు 7న పంజాబ్ రాష్ట్రంలోని మృత్ సర్ లో ఓబీసీ జాతీయ మహాసభలు జరుగుతాయని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలో సోమవారం జాతీయ మహాసభలకు సంబంధించి వాల్‌పోస్టర్లను స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏడాది ఓ రాష్ట్రంలో జాతీయ మహాసభలు నిర్వహిస్తామని చెప్పారు. ఓబీసీల డిమాండ్ల సాధన తో పాటు భవిష్యత్ కార్యాచరణ రూపొందించడానికి జాతీయ మహాసభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభలకు దేశంలోని వివిధ రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధులు ముఖ్య నాయకులు హాజరవుతారని అన్నారు. జాతీయస్థాయిలో కులగనన చేపట్టి బీసీలకు జనాభా ప్రాతిపదికన రిజర్వేషన్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు రంగంలో సైతం ఎస్సీ ఎస్టీ బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ జాతీయ మహాసభలకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో హాజరుకావాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ సమావేశాలలో బీసీలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించి ఏకగ్రీవ తీర్మానం చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ స్వామి గౌడ్, బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేశ్వర్ గౌడ్, బీసీ ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్, విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్, బీసీ కుల సంఘాల జేఏసీ కన్వీనర్ బాలరాజ్ గౌడ్, నాయకులు దుర్గయ్య, కాశన్న యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.18 వేలు చెల్లించాలి

- జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సోమవారం జోగులాంబ గద్వాల జిల్లాలోని కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించి కలెక్టర్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి వీ.వీ నరసింహ మాట్లాడుతూ గతంలో ఆశా వర్కర్ల 15 రోజుల సమ్మె సందర్భంగా ప్రభుత్వ స్పందించి ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరిస్తామని రాతపూర్వకంగా ఒప్పందం చేసుకోవడం జరిగిందని, అలాగే కాంగ్రెస్ పార్టీ ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కారం చేస్తా మని మేనిఫెస్టో పొందుపరిచిందని ఇచ్చిన హామీ ప్రకారం కనీస వేతనం రూ. 18 వేలు చెల్లించాలని, ఆశాలకు నిర్వహించే ఎగ్జామ్ రద్దు చేయాలని, ప్రతినెల 2వ తేదీన జీతాలు చెల్లించాలని,రిటైర్మెంట్ బెనిఫిట్స్ పీఎఫ్, ఈఎస్ఐ సౌక ర్యాలు కల్పించి ప్రమాద ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. పెండింగ్లో ఉన్న ఆరు నెలల ఏరియర్స్ చెల్లించాలని, ఆశాలకు రెస్టు రూములు ఏర్పాటు చేయాలన్నారు. యూనిఫామ్ మెడికల్ కిట్టు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు ఏ. వెంకటస్వామి, జిల్లా నాయకులు నంసింహ , యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పద్మ , సునీత, నాగ, ప్రమీల , కురువపల్లి పద్మ , కాంతమ్మ , నరసమ్మ , మాధవి , సునీత, శ్రీదేవి , లక్ష్మి , నాగేశ్వరమ్మసరస్వతి,అనసూయమ్మ , పద్మ , చిట్టెమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు ..
నీటి ప్రవాహాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

నవతెలంగాణ - ధరూర్



గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలంలోని ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నీటి ప్రవాహాన్ని ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం కన్నా ఈ సంవత్సరంలో సకాలంలో వర్షాలు పడడంతో కర్ణాటక ప్రాంతంలోని ఆల్మట్టి నారాయణపూర్ డ్యాం, కర్ణాటక , మహారాష్ట్రలో విస్తారంగా వర్షాలు రావడంతో 1లక్ష 50 వేలపైన క్యూసెక్కులు నీరు వచ్చి నిండిపోవడంతో జూరాల ప్రాజెక్టు నీటి ప్రవాహం పెరిగిందన్నారు. ఇప్పటికే 30కు పైగా గేట్లను తెరిచినట్లు తెలిపారు. పవర్ జనరేట్ని కూడా నాలుగు యూనిట్లు స్టార్ట్ కావడం జరిగిందన్నారు. రైతులు వ్యవసాయ పనులు ప్రారంభించి నాట్లు వేసుకోవడం జరుగుతుందన్నారు. రైతులకు చివరి ఆయకట్టు వరకు నీటిని అందించే విధంగా కృషి చేస్తామన్నారు. రైతు రుణమాఫీ లక్ష రూపాయలు కావడంతో రైతులకు ఎంతో సంతోషంగా ఉన్నదని అన్నారు. రైతుల అభివృద్ధి కోసం కృషి చేసి దేశంలోని తెలంగాణ రైతాంగం అగ్రస్థా నంలో నిలిచే విధంగా ప్రభుత్వం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, కాంగ్రెస్ పార్టీ నాయకులు అజయ్ ఉరుకుందు, హనుమంతు, ప్రభాకర్ గౌడ్ కురుమన్న, ఈశ్వర్ , ప్రవీణ్ , రైతులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను ..
పరిష్కరించాలని కలెక్టర్కు వినతి

నవతెలంగాణ - గట్టు



మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2018 నుంచి సైన్స్ గ్రూపులు ఎంపీసీ, బైపీసీ మంజూరు చేసినా..ఎంపీసీ, బైపీసీ బోధించ డానికి సైన్స్ అధ్యా పకులను నియమించలేదని, అతిథి అధ్యాప కులు నియమించి వారి జీతభత్యాలు మంజూరు చేయాలని పీడీఎస్ జిల్లా అధ్యక్షుడు హలీం పాషా కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. సంవత్సరం నుంచి జీతాలు రాక అధ్యాపకులు ఇబ్బందులను ఎదుర్కొం టున్నారన్నారు. పెండింగ్లో ఉన్న తొమ్మిది లక్షలను వెంటనే విడుదల చేయాలని కోరారు. గట్టు మండల కేంద్రంలో ఆరగిద్ద జెడ్పీహెచ్ఎస్లో ఉపాధ్యాయుల కొరత ఉందని, 2010, 2011వ సంవత్సరంలో హై స్కూల్కు మంజూరైన పోస్టులు మూడు మాత్రమే సోషల్ ఇంగ్లీష్ మాథ్స్ పోస్టులకు మాత్రమే ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. తెలుగు ,హిందీ , ఫిజిక్స్ , బయాలజీ సబ్జెక్టుల ఉపాధ్యాయులు లేకపోవడంతో విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వారి స్థానంలో విద్యా వాలంటీర్లను కేటాయించాల్సిందిగా కోరారు. కేటీదొడ్డి మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిరావు పూలే విద్యాల యంలో మూత్రశాలలు, మరుగుదొడ్లు నిర్మించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. గట్టు మండల కేంద్రం నుంచి 30 మంది ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లారని, 8 మంది ఉపాధ్యాయులు మాత్రమే బదిలీ పై వచ్చినట్లు తెలిపారు.

కళాశాల, వసతి గృహాలను ఏర్పాటు చేయాలి

- బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



ఎస్సీ , బీసీ కాలేజ్ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్స్ను ఏర్పాటు చేయాలని బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య కోరారు. సోమవారం కలెక్టర్, ఎమ్మెల్యే సమక్షంలో కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా లోని అన్ని హాస్టల్స్ వార్డెన్లు , విద్యార్థి సంఘాలతో నిర్వహించిన సమావేశంలో బీఆర్ఎస్వీ జిల్లా కో ఆర్డినేటర్ మాట్లాడుతూ ఐజ మండలం చాలా పెద్ద జనాభా కలిగిన ప్రాంత మని,దాదాపు 60 గ్రామాలతో అనుబంధం కలిగి ఉన్నదని, ఇంతవరకు కాలేజీ విద్యార్థుల కోసం వసతి గృహాలు లేవని, అయిజ మండల కేంద్రలో ఎస్సీ , బీసీ కాలేజ్ బాయ్స్ అండ్ గర్ల్స్ హాస్టల్స్ను ఏర్పాటు చేయా లన్నారు. నడి గడ్డలోని అన్నిఎస్సీ, ఎస్టీ, బీసీ హాస్టల్స్లో మౌలిక సదుపా యాలు కల్పించాలన్నారు. హాస్టళ్లలో కిటికీలకు దోమల జాలీలను అమ ర్చాలని, టాయిలెట్స్, బాత్రూమ్స్ , పరిసరాలను పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకో వాలన్నారు. హాస్టల్స్లో విద్యార్థులకు కమ్యూనికేషన్ స్కిల్స్ను సాయంత్రం వేళలో విద్యా ర్థులకు స్టడీ అవర్స్ కోసం టూటర్సును నియమించాలన్నారు. వార్డెన్లు మెనూ ప్రకారం టిఫిన్ భోజనం అందించే విధంగా సమయానికి హాస్టల్లో ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.

బాధిత కుటుంబానికి చెక్కు అందజేత

జోగులాంబ గద్వాల :



అనారోగ్యంతో మృతి చెందిన పోలీసు కుటుంబానికి చెక్, పెన్షన్, డెత్ గ్రాట్యుటీ మంజూరు లెటర్ను జిల్లా ఎస్పీ టీ . శ్రీనివాస రావు అంద జేశారు. పోలీస్ అధికారి కుటుంబ సభ్యులను ఎస్పీ ఇన్సిడెంటల్ చార్జెస్ క్రింద రూ.10 వేలు చెక్ను, పెన్షన్, డెత్ గ్రాట్యుటీ మంజూరు లెటర్ను అందజేశారు. సాయుధ దళ పోలీస్ కార్యాలయంలో ఏఆర్ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కేఎస్ సురేష్ బాబు ఈ సంవత్సరం జనవరి నెలలో అనారోగ్యం తో మరణించగా బాధిత కుటుంబ సభ్యులకు ఇన్సిడెంటల్ చార్జెస్ క్రింద రూ.10 వేల చెక్ను ఎస్పీ అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను తెలుసుకున్నారు. అనం తరం ఆయన మాట్లాడుతూ విధి నిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. బాధిత కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ ఏ. ఓ సతీష్, అర్ . ఐ వెంకటేష్ , కేఎస్ సురేష్ బాబు భార్య సువర్ధమ్మ, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఫిర్యాదుపై చర్యలు చేపట్టి పరిష్కరించాలి : ఎస్పీ

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల



పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుపై త్వరితగతిన విచారణ చేపట్టి చట్ట ప్రకారం పరిష్కరించాలని, అలాగే సివిల్ వివాదాలు పోలీస్ స్టేషన్ లలో పరిష్కరించబడవు అనే విషయాన్ని ఫిర్యాదులకు తెలియజేయాలని ఎస్పీ టీ.శ్రీనివాస రావు పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణిలో బాగంగా జిల్లా పోలీసు కార్యాలయంకు వచ్చిన 16 ఫిర్యాదులను ఎస్పీ.డీ.ఎస్పీ సత్యనారాయణతో కలిసి స్వీకరించారు. సివిల్ వివాదాలకు సంబంధించిన ఎటువంటి ఫిర్యాదులైనా కోర్టు ద్వారానే పరిష్కరించుకునేటట్లు ఫిర్యాదు దారులకు తెలుపాలని ఆదేశించారు. ఆలంపూర్, గద్వాల్ , శాంతిన గర్ సర్కిల్ అధికారులు పాల్గొన్నారు. భూ వివాదాలకు సంబంధించి 09, అప్పుగా తీసుకున్నా డబ్బులు తిరిగి ఇవ్వడం లేదని -03, వేసిన పంటలను నాశనం చేయటం గురించి -03 ఫిర్యాదులు అందినట్లు తెలిపారు.

అన్ని హంగులతో .. కూరగాయల మార్కెట్

- కలెక్టర్ బీ.ఎం. సంతోష్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రజల సౌకర్యార్థం అన్ని హంగులతో కూరగాయల మార్కెట్ను తీర్చిదిద్దేందుకు తమ వంతు కృషి చేస్తామని కలెక్టర్ బీ.ఎం. సంతోష్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ సమీపంలో గల కూరగాయల మార్కెట్ను శాసన సభ్యులు బండ్ల కృష్ణ మోహన్రెడ్డితో కలసి కలెక్టర్ బీ.ఎం సంతోష్ సందర్శించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలకు అన్ని వసతులతో అందుబాటులో ఉండే విధంగా కూరగాయల మార్కెట్లో అవసరమైన రోడ్డు, డ్రైనేజీ పనులను చేపట్టి ప్రజలకు, వ్యాపారస్తులకు ఇబ్బంది లేకుండా చూస్తామని తెలిపారు. "డ్రైనేజ్ సమస్యలను పూర్తి స్థాయిలో పరిష్కరించి నేరుగా రోడ్డు డ్రైనేజ్కు అనుసంధానించేందుకు చర్యలు తీసుకుం టామని అన్నారు. మున్సిపాలిటి వారు ఎప్పటికప్పుడు చెత్త సేక రించి తీసుకెళ్లాలని, ప్రతిరోజు పారిశుద్ధ్య పనులు చేప ట్టాలని మున్సిపల్ కమిషనర్ను ఆదేశించారు. ఈ సందర్భ ంగా ఎమ్మెల్యే మాట్లా డుతూ గత పది సంవత్సరాల కిందట మార్కెట్ అధిక వర్షపాతంతో కూలి పోవడం జరిగిందని, ఆ తర్వాత మున్సిపాలిటీ వారు షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేయడం జరిగిందని, అయినప్పటికీ సరైన వసతులు లేకపోవడంతో కాంప్లెక్స్ పూర్తి స్థాయిలో వినియోగంలోకి రాలేదని అ న్నారు. మార్కెట్ కాంప్లెక్స్ కు అవసరమైన పనులను చేపట్టి కూరగాయల విక్రయదారులకు, ప్రజలకు సదుపాయాలు కల్పించే విధంగా అన్ని హంగులతో తీర్చి దిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో అద నపు కలెక్టర్ నర్సింగ రావు, మున్సిపల్ కమిషనర్ శంకర్ సింగ్, వార్డు కౌన్సిలర్ రజకజయశ్రీ ,నర్సింహులు, మురళి, బాబర్ ఉన్నారు.



మహిళా డిగ్రీ కళాశాల ప్రారంభం

నవతెలంగాణ - ధరూర్

గద్వాల్ జిల్లాలోని ధరూర్ మండలంలో మహాత్మా గాంధీ జ్యోతి రావ్ పూలే కళాశాలను శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డితో కలిసి కలెక్టర్ బీ. ఎం. సంతోష్ సోమవారం ప్రారంభించారు. గద్వాల్ జిల్లాలోనీ ధరూర్ మండలంలో నూతన కళాశాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడుతూ ధరూర్ మండల కేంద్రంగా గట్టు, కే.టీ దొడ్డి విద్యార్థులు ఇంటర్మీడియట్ పూర్తి చేసిన



తర్వాత డిగ్రీ చదువుకోవాలనుకున్న కాలేజ్ దూరంగా ఉన్న కారణంతో ఇబ్బందులను ఎదుర్కొనేవారని, గ్రామీణ ప్రాంతాల యువతులకు అందుబాటులో ఉండే విధంగా డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ప్రభుత్వం కళాశాలకు అవసరమైన సిబ్బంది , అన్ని వసతులు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ ఇప్పటి వరకు 134 అడ్మిషన్స్ చేయడం జరిగిందన్నారు. కళాశాలలో 9 రకాల కోర్సులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యారంగా అభివృద్ధికి వివిధ పాఠశాలలు, గురుకుల పాఠశాలలు, ప్రతి మండలంలో ఇంటర్ కళాశాలలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా నర్సింగ్ కాలేజీ, మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసుకోవడం జరిగిందని, వివిధ కోర్సులకు సంబంధించిన కళాశాలను కూడా గద్వాల ప్రాంతంలో ఏర్పాటు చేసుకోవడం జరిగిందని అన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వెంకట్రావు, కళాశాల ప్రిన్సిపాల్ దేవనందన్, పరుమాల ప్రిన్సిపాల్ అనిల కుమారి, కేటీదొడ్డి ప్రిన్సిపాల్ శ్రీను, శాంతినగర్ ప్రిన్సిపాల్ ధర్మా రెడ్డి, లెక్చరర్స్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో సమస్యలను పరిష్కరించాలి

- ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ప్రభుత్వ ఆసుపత్రుల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ఐద్వా జిల్లా కార్యదర్శి ఏ. నర్మద కోరారు. సోమవారం అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని ప్రభుత్వ ఆసుపత్రులలో నెలకొన్న సమస్యలు పరిష్కారం చేయాలని కలెక్టర్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఐద్వా జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ మహిళా సంఘం ఆధ్వర్యంలో గత 15 రోజులుగా జిల్లాలోని వివిధ మండలాలతో పాటు జిల్లా ఆస్పత్రిలో రోజువారి ప్రజలకు అందు తున్న సేవలు,అక్కడ సదుపాయాలను సర్వే నిర్వహి ంచి నట్లు తెలిపారు. గట్టు మండల కేంద్రంలోని ఆసుపత్రిలో స్టాఫ్ నర్స్ రెగ్యులర్ డాక్టర్ లేకపోవడం, నాలుగు పడకల మాత్రం ఉండటంవల్ల కేటీదొడ్డి మండలం సంబంధించిన ప్రజలు కూడా గట్టు పీహెచ్సీకి రావడంతో బెడ్ల కొరత ఏర్పడుతుందని ,తక్షణమే 30 పడగలకు పెంచాలన్నారు. మల్దకల్లులో ప్రహరీ నిర్మాణం సరిగాలేదని, దాన్ని పూర్తి చేయా లన్నారు. డాక్టర్లు, నర్సుల, ల్యాబ్ టెక్నీషన్స్ కొరత, ఉందని , సరైన మందులు సదుపాయాలు లేవని, న్యూట్రిషన్ కిట్ లు ఇవ్వడం అందించడం లేదన్నారు. మండలంలోని కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు ,నర్సులు, ఏఎన్ఎంల కొరత తో పాటు బాత్రూం లు, నీటి వసతి తదితర సమ స్యలు నెలకొన్నాయన్నారు.జిల్లాలోని ఆసుపత్రులలో డాక్టర్లు, నర్సులతో తదితర సమస్యలు ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాకాలం కాలం కావ డంతో మలేరియా, టైఫాయిడ్, డేంగు, కలరా, అతి సారా తదితర వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నాందున తక్షణమే సరైన మందులు సిబ్బందిని అందుబాటులో ఉంచాలని అన్నారు. లలితా, పద్మావతి, వెంకటేశ్వరి, రాధా, కృష్ణ వేణి, కళావతి తదితరులు పాల్గొన్నారు.



జూరాలకు భారీ వరద.. 37 గేట్లు ఎత్తివేత

నవ తెలంగాణ - ధరూరు



ప్రియదర్శని జూరాల ప్రాజెక్టులో సోమవారం అధికారుల సమాచారం నుంఆల్మట్టి నారాయణపూర్ డ్యాంల నుంచి భారీ ఎత్తున జూరాలకు వరద నీరు వచ్చి చేరుతోంది. జూరాలకు ఎగువ ప్రాంతం నుంచి ఇన్ఫ్లో ఒక్క లక్ష అరవై తొమ్మిది వేల క్యూస్సెక్ రాగా జూరాల ప్రాజెక్టులో 37 గేట్లు వ్యక్తి గేట్ల ద్వారా ఒక్క లక్షల 45 వేల 410 క్యూసెక్కుల నీటిని గేట్ల ద్వారా శ్రీశైలం జలాశయంలోనికి విడుదల చేస్తున్నారు. జల విద్యుత్ కేంద్రం ద్వారా ఆరు యూనిట్ల నుంచి 29వేల 307 క్యూసెక్కుల తీరును పవర్ నుంచి వదులుతున్నారు. జూరాల ప్రాజెక్టులు నీటిమట్టం 318. 516 నీటిమట్టం ఉండగా బరగనీరు కిందికి వెళ్లడంతో ప్రస్తుతం నీటి నిల్వ 317.500 ప్రస్తుతం కొనసాగుతుంది. 7.645 టీఎంసీల వాటర్ నుంచు కొని దిగువ ప్రాంతానికి నెట్టెంపాడుకు 1500 బీమా వన్ 1300 లెఫ్ట్ కెనాల్కు 640 రైట్ కెనాలకు 584 క్యూసెక్కుల నీటిని కెనాలకు వదులు తున్నారు. ప్రాజెక్టు మొత్తం మీద దిగువ ప్రాంతానికి ఒక్క లక్ష 78,783 క్యూసెకలదీరని శ్రీశైలం జలాశయంలోనికి వదులుతున్నట్లు పీజేపీ అధికారులు తెలిపారు.

జాతీయస్థాయి తైక్వాండో పోటీలకు
విద్యార్థి ఎంపిక

నవతెలంగాణ - ధరూరు



ఈ నెల 19 నుంచి 21 వరకు మంచిర్యాల జిల్లాలో జరిగిన రాష్ట్ర స్థాయి తైక్వాండో పోటీలలో ధరూరు మండలానికి చెందిన కే శ్రీనాథ్ పదో తరగతి విద్యార్థి రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలలో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించి జాతీయ స్థాయికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానో పాధ్యాయులు ప్రతాపరెడ్డి తెలిపారు. ఆగస్టు నెల లో మహారాష్ట్రలో జరిగే జాతీయ స్థాయి పోటీలలో విద్యార్థి పాల్గొంటున్నట్లు పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు వీ శ్రీనివాసులు,తైక్వాండో కోచ్ రషీద్ తెలిపారు . విద్యార్థి శ్రీనాథ్ ను పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులు అభినందించారు.

ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి : ఎమ్మెల్యే




నవతెలంగాణ - ఉండవల్లి

ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండాలని స్థానిక ఎమ్మెల్యే విజయుడు అన్నారు. సోమవారం అలంపూర్ చౌరస్తాలో ఎస్సార్ జనరల్ అండ్ చిల్డ్రన్స్ నూతన హాస్పిటల్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అల్లంపూర్ చౌరస్తాలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఎస్సార్ జనరల్ చిల్డ్రన్స్ ఆసుపత్రిని ప్రారంభించడం హర్షణీయమన్నారు. అన్ని పరికరాలతో సౌకర్యాలు ఏర్పాటు చేసి వైద్యాన్ని సేవలు పిల్లలు అనారోగ్య వృద్ధుల సైతం చికిత్సలు చేయించుకునేందుకు అవకాశంగా ఉంటుందని, ఆస్పత్రిని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చల్లా విమానాలు హరి ప్రసాద్ రెడ్డి కలుగొట్ల పీఏసీఎస్ చైర్మన్ గజేంద్ర రెడ్డి మాజీ జడ్పిటిసి శేసిరెడ్డి బొంకూరు టీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అభిమానులు సర్దార్ కృష్ణనాయుడు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబ సభ్యులకు పరామర్శ

నవతెలంగాణ - ధరూర్



గద్వాల నియోజకవర్గం కే.టీ దొడ్డి మండలంలోని కొండాపురం గ్రామానికి చెందిన యువ రైతు నర్సింహులు విద్యుదాఘాతంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న వెంటనే ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి గద్వాల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మృతదేహానికి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఎమ్మెల్యే వెంట మాజీ ఎంపీపీ విజయ్, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణనాయుడు, నాయకులు శేఖర్ రెడ్డి, పవన్ రెడ్డి ఉన్నారు.

భౌతికకాయనికి నివాళి

నవతెలంగాణ - గట్టు

మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వెంకటేష్గౌడ్ తల్లి మాణిక్యమ్మ, అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకొన్న జిల్లా బిఆర్ఎస్ పార్టీ నాయకులు బాసు హనుమంతు నాయుడు వారి స్వగృహానికి వెళ్లి ఆమె భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో తిరుమల్, గంగాధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగన్వాడీల్లో ప్రాథమిక విద్యను పెట్టడం సరికాదు

- టీఎస్ యూటీఎఫ్
  జిల్లా అధ్యక్షుడు తిమ్మప్ప

నవతెలంగాణ - గట్టు

అంగన్వాడీల్లో ప్రాథమిక విద్యను ప్రవేశపెట్టడం సరికాదని యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు తిమ్మప్ప అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మిగిలి పోయిన పోస్టులను వెంటనే ప్రమోషన్ ద్వారా భర్తీ చేయాలని, పీఎస్ హెచ్ఎంగా బీఈడీ వారిని కూడా నియమించాలని, ప్రభుత్వం అంగన్వాడీలలో ప్రాథమిక విద్యార్థులను 1-3 తరగతులు పెట్టడం సరైనది కాదన్నారు. దీంతో ప్రాథమిక పాఠశాలలు నిర్వీర్యం అయ్యే ప్రమాదం ఉందన్నారు.లెఫ్ట్ ఓవర్ వేకెన్సీలను భర్తీ చేయాలన్నారు. బదిలీల్లో భాగంగా ఎస్జీటీ ఉపాధ్యాయులు అందర్నీ కూడా రిలీవ్ చేసి వారి స్థానంలో విద్యా వాలంటీర్లు నియమించాలని, మ్యూచువల్లో వచ్చిన ఉపాధ్యాయుల అందరికీ రెండు సంవత్సరాల సర్వీస్ పూర్తయినందున వారికి కూడా ట్రాన్స్ఫర్లో అవకాశం కల్పించాలన్నారు. ఉన్నత పాఠశాలల టైం టేబుల్ ను గతంలో మాదిరిగానే పాటించాలన్నారు. పాఠశాలలో స్కావెంజర్స్ నియమించాలన్నారు. పెండింగ్లో ఉన్న అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ నిధులను విడుదల చేసి పనులను పూర్తి చేయాలన్నారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చంద్రకాంత్ ,జిల్లా నాయకులు రామాంజనేయులు , గట్టు మండల అధ్యక్షుడు , సతీష్ , మండల ప్రధాన కార్యదర్శి , తిరుమలేష్ , మండల ఉపాధ్యక్షుడు సురేష్ పాల్గొన్నారు.



రిజర్వేషన్లను రద్దు చేయాలనే హక్కు స్మిత సభర్వాల్కు ఎక్కడిది?

- జిల్లా అధ్యక్షులు చంటి

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల

వికలాంగులకు రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను రద్దు చేయాలని ప్రకటించే హక్కు స్మిత సభర్వాల్ కు ఎక్కడిదని, వికలాంగులను కించపరిచే విదంగా ట్విట్టర్లో పోస్ట్ పెట్టిన ఐఏఎస్ స్మిత సభర్వాల్పై చర్యలు తీసుకోవాలని వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు చంటి డిమాండ్ చేశారు. సోమవారం అంబెద్కర్ చౌక్ నుంచి కలెక్టర్ ఆఫీస్ వరకు వికలాంగుల హక్కుల జిల్లా వేదిక జోగుళాంబ దివ్యాంగుల సేవా కమిటీ ఆధ్వర్యంలో వికలాంగుల రిజర్వేషన్లపై స్మిత సభర్వాల్ చేసిన వ్యాఖ్యాలకు నిరసనగా నల్ల బ్యాడ్జ్ లతో ప్రదర్శన చేపట్టి కలెక్టర్ బీ.ఎం సంతోష్కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల సేవా సంఘం జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్రంలో సీనియర్ ఐఏఎస్ అధికారిగా చెలామణి అవుతూ వికలాంగులకు కేంద్ర ప్రభుత్వ సర్వీస్లలో రిజర్వేషన్స్ అవసరం లేదని ప్రకటించడం ఆమె అహంకారానికి నిదర్శనం అన్నారు. కేంద్ర ప్రభుత్వ సర్వీస్ ఉద్యోగ నియామకాలో వికలాంగుల రిజర్వేషన్ అమలు చేయాలని కోర్ట్ తీర్పులు ఉన్నాయనే విషయం తెలియకుండా ఐఏఎస్ ఎలా అయ్యారని ప్రశ్నించారు. ప్రతిభ ఎవ్వరి సొత్తు కాదని అంగవైకల్యం కలిగిన అనేక మంది సమాజంలో అద్భుతలు సృష్టిస్తున్న విషయం గుర్తించుకోవాలని అన్నారు. వికలాంగుల మనోభావాలు దెబ్బతినెలా ప్రవర్తించిన స్మిత సభర్వాల్ వెంటనే వికలాంగులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వికలాంగుల హక్కుల చట్టం 2016 మార్గదర్శక సూత్రాలైన సమానత్వం, వివక్షకు వ్యతిరేకంగా ఆమె ట్విట్టర్లో ప్రకటించడం జరిగిందని అన్నారు. వికలాంగుల ప్రతిభ గురించి ఏసీ రూములో కూర్చునే స్మిత సభర్వాల్కు ఏమి తెలుసనీ అన్నారు. వికలాంగుల పట్ల ఆమెకున్న సంకుచిత మానసత్వం బయట పడిందని అన్నారు. ఐఏఎస్ లు ఫీల్డ్ వర్క్ చేయాలని, వికలాంగులు ఐఏఎస్ అయితే ఫీల్డ్ వర్క్ చేయలేరని ప్రకటించడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. వికలాంగులను కించపరిచే విదంగా మాట్లాడిన ఆమెపై 2016 ఆర్పీడబ్ల్యూడీ చట్టం ప్రకారం కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్య మంత్రి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వెంటనే స్పందించి ఆమెపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పోలీస్ ఉన్నత అధికారులు స్పందించి సుమోటగా కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా దివ్యాంగుల కార్యవర్గ సభ్యులు వీరయ్య గౌడ్, జయంతుడు, కొండపల్లి కృష్ణ, డబ్బా నరసింహులు, సత్య రెడ్డి, ఇటిక్యాల వెంకటేష్, ఆంజనేయులు, నజగ్రహారం అంజి, ఖలీల్ , ఎండీ మహబూబ్, శాలిమియా, మంజుల, మద్దిలేటి, అనంతపురం పరిష, అల్లపాడు రమేష్ , శేఖర్, గోవింద్, సతీష్, శ్రీను , రాముడు . ఎండీ ధోని , దివ్యాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

